తీన్మార్
తెలుగు దినపత్రిక

## వాగ్బాణాలే - జవాబు లేదు

ప్రధానమంత్రి నరేంద్రమోడీ సంభాషణా చతురు డు. పదప్రయోగాలతో, వాగ్బాణాలతో ప్రతిపక్షాలను నోరెత్తనీయకుండా చేస్తున్నారు. ఎక్కడ ఏ పదం ఉప యోగించాలో, ఏ ఉపమానాన్ని వాడాలో ఆయనకు బాగా తెలుసు.ఇందుకు ఎన్నో ఉదాహరణలు. తాజాగా, అదానీ వ్యవహారంలో ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టేందుకు ఆయన ప్రతిపక్షాలు విసిరే బురదలోనూ కమలం వికసిస్తుందంటూ సెటైర్ వేశారు.ఇది వినడానికి ఎంతో సొంపుగా ఉంది. లాజికల్‌గా ఉంది. నైతికంగా మాత్రం నిలబడదు. తన ప్రభుత్వంపై వచ్చిన ఆరోపణ లకు సూటిగా సమాధానం చెప్పకుండా యూపీఏ కాలం నాటి కుంభకోణాలను ఏకరవు పెట్టి ప్రతిపక్షాల నోళ్ళు మూయించేందుకు ప్రయత్నించారన్న అభిప్రాయం అందరిలోనూ వ్యక్తం అవుతోంది. యూపీఏ పాలనలో స్పెక్ట్రమ్, బొగ్గు కుంభకోణాలపై ఆరోపణలు, ప్రత్యారోప ణలతో పార్లమెంటు రోజుల తరబడి వాయిదా పడింది. ఇప్పుడు అదానీ వ్యవహారం పార్లమెంటును రోజుల తరబడి కుదిపేస్తోంది. ప్రధాని ప్రస్తావించిన యూపీఏ కాలం నాటి కుంభకోణాలపై విదేశీ సంస్థల నుంచి మాట పడలేదు.అదానీ నడిపిన వ్యవహారాన్ని గురించి అమె రికాకి చెందిన పరిశోధనా సంస్థ హిండెన్‌బర్గ్ వ్యాఖ్యాని స్తూ జాతీయవాదం ముసుగులో కోట్లాది విలువైన షేర్ల ను మసిపూసి మారేడు కాయ చేశారంటూ వ్యాఖ్యానిం చింది. యూపీఏ హయాంలో వెలుగు చూసిన కుంభ కోణాల సందర్భంగా ఏ విదేశీ సంస్థా ఈ మాదిరి వ్యాఖ్య చేయలేదు. స్పెక్ట్రమ్ కుంభకోణంలో యూపీఏ ప్రధాన భాగస్వామ్య పక్షానికి చెందిన డిఎంకె నాయకుడు రాజా నూ, ఆనాటి డిఎంకె అధ్యక్షుడు కరుణానిధి కుమార్తె, పార్లమెంటు సభ్యురాలు కనిమొళిని జైలులో పెట్టారు. యూపీఏ హయాం నాటి కుంభకోణాలు కేవలం జాతీ య స్థాయిలోనే ప్రభుత్వం ప్రతిష్టను మంటగలపగా, ఇప్పటి అదానీ వ్యవహారం అంతర్జాతీయ స్థాయిలో ప్రభుత్వప్రతిష్టను మసకబార్చింది. దీనిని గురించి ప్రతిపక్షాలు ప్రస్తావించినప్పుడు ప్రధానమంత్రి కనీసం మాట మాత్రంగానైనా సమాధానం చెప్పలేదు. కాంగ్రెస్ హయాంలో జరిగిన కుంభకోణాల గురించి ఆయన ఇదే సభలో ఇదే స్థానంలోఉండి ఎన్నిసార్లు ఎండగట్టారో నిరంతర వార్తా ప్రవంతులను వీక్షిస్తున్న వారికి తెలుసు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రసంగానికి కృతజ్ఞతలు తెలియజేసే అవకాశాన్నీ,సమయాన్నీ ఆయన తన ప్రభుత్వం చేసిన మంచి పనులకు, ప్రతిపక్షాలపై విమర్శలకే ఎక్కువ వినియోగించారు. రాజ్యాంగంలోని 356వఅధికరణాన్ని విని యోగించి రాష్ట్ర ప్రభుత్వాలను కాంగ్రెస్ ప్రభుత్వం పడగొట్టిందంటూ మోడీ వెల్లడించి న గణాంకాల వివరాలను ఎవరూ కాదనడం లేదు. అయితే, 8 రాష్ట్రాల్లో బీజేపీయేతర ప్రభుత్వాలను ఫిరా యింపుల ద్వారా పడగొట్టింది తమ ప్రభుత్వ హయాంలోనేనన్న సంగతిని విస్మరించారు. అవినీతి విషయం లో తమ ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తోందం టూ మోడీ చెప్పుకొచ్చారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అవినీతి గురించి మీడియాలో రోజూ కథనాలు వస్తున్నా యి. కర్నాటకలో సాక్షాత్తూ మంత్రులే పనుల్లో కమిషన్ డిమాండ్ చేయడం వల్ల ఇద్దరు కాంట్రాక్టర్లు ఆత్మహత్య లు చేసుకున్న ఘటనలకు ప్రధాని ఏంసమాధానం చెబు తారు. అసోంలో, త్రిపురలో అవినీతి ఆరోపణల కారణంగానే ముఖ్యమంత్రులను మార్చాల్సి వచ్చింది. అంత మాత్రాన కాంగ్రెస్ అవినీతినీ,యూపీఏ భాగస్వామ్య పక్షాల అవినీతినీ ఎవరూ సమర్థించరు. కానీ, అవినీతి విషయంలో కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని ప్రజ లు బాహాటంగా చెప్పుకుంటున్నారు.కరోనా నిరోధక వ్యాక్సిన్ల తయారీ, పంపిణీ గురించి ప్రధానమంత్రి పదే పదే చెబుతున్నారు.రెండు వ్యాక్సిన్ల తయారీ యూనిట్ల కు యూపీఏ హయాం లోనే బీజాలు పడ్డాయి. విదేశాలకు వ్యాక్సిన్లు సరఫరా చేయడంలో మోడీ చొరవ చూపడం వల్లనే ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం భారత్‌ని ప్రశంసిం చింది పొరుగుదేశాలు, మిత్ర దేశాలు కష్టాల్లో ఉన్నప్పు డు ఆదుకోవడం అనేది యూపీఏ హయాంలోనూ జరిగింది.అలాంటివి ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా క్రమానుగతంగా జరిగిపోతూ ఉంటాయి. కుంభకోణాల పై సంయుక్త పార్లమెంటరీ కమిటీ దర్యాప్తు కాంగ్రెస్ హయాంలో జరిగింది. బోఫోర్స్ కుంభకోణంపై ఆనాటి కేంద్ర మంత్రి శంకరానంద నేతృత్వంలో జేపీసీని ఏర్పా టు చేయడం జరిగింది. అదానీ వ్యవహారంపై జేపీసీని ఏర్పాటు చేయమన్న ప్రతిపక్షాల డిమాండ్‌ని ఆమోదిం చేందుకు మోడీ ప్రభుత్వం ఎందుకు వెనకాడుతోంది. వాదనా పూర్వకంగా తీసుకుంటే ఇలాంటివి ఎ న్నో ఉన్నా యి. ప్రతిపక్షాల డిమాండ్లకు స్పందించడం ప్రభుత్వం ధర్మం. అందుకు విరుద్ధంగా ఏవేవో చెప్పుకుంటూ పోవ డం తప్పించుకోచూడటమే. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలకు ప్రధానమంత్రి సూటిగా సమాధానాలు చెప్ప లేదు. ఎదురుదాడితోనే తన ప్రసంగాన్ని ముగించారు. అందుకే, హిందూసేన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేయడం ఆశ్చర్యాన్ని కలిగించలేదు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇరవై ఏళ్ళ క్రితం గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చోటు చేసుకున్న ఘటనలపై బీబీసీ డాక్యుమెంటరీని రూపొం దించింది. అది హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందంటూ ఫిర్యాదులు రావడంతో ఆ డాక్యు మెంటరీ ప్రదర్శనను కేంద్రం నిషేధించింది.దానిపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసు ఇచ్చింది.అది వేరే విష యం. ఒక ప్రత్యేక కార్యక్రమంపై నిషేధం విధించాలని కోరడం వేరు, అసలు ఆ సంస్థ ప్రసారాలనే నిషేధించాల ని కోరడం వేరు. ఈ తేడాను సుప్రీంకోర్టు తీర్పు గుర్తు చేసి నట్టు అయింది. ప్రపంచ వ్యాప్తంగా బీబీసీకి ఉన్న ప్రాము ఖ్యత, గుర్తింపును దృష్టిలో ఉంచుకుని సుప్రీంకోర్టు హిందూసేన అధ్యక్షుడు విష్ణు గుప్తా దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. నిజానికి ఇది మతంతో సంబం ధం ఉన్న డాక్యుమెంటరీ కానే కాదు. ఆనాటి ఘటనల గురించి నేటి తరం వారికి గుర్తు చేయడమే ఆ సంస్థ ఉద్దే శ్యం కావచ్చు.అయితే,జస్టిస్ సంజయ్ ఖన్నా, జస్టిస్ సుందరేశ్‌లతో కూడిన ధర్మాసనం పిటిషనర్ వాదన పూర్తిగా అసంబద్ధమని స్పష్టం చేస్తూ,ఇలాంటి పిటిషన్ ల వల్ల కోర్టు సమయం వృధా అవుతోందని పేర్కొంది. ఇలాంటి పిటిషన్లపై సుప్రీంకోర్టు అసహనాన్ని వ్యక్తం చేయడం ఇదిమొదటి సారి కాదు.ప్రజాప్రయోజనం లేని అంశాలపై ప్రజాప్రయోజన వ్యాజ్యాలు (పిల్) దాఖలు చేయడం ఈ మధ్య అలవాటైందని ఆ మధ్య సర్వో న్నత న్యాయస్థానం న్యాయమూర్తులు నిర్వహిం చిన పదవి కాలంలో జరిగిన సంఘటనల గురించి ప్రస్తా విం చడం వల్ల వివరాలను తెలియజేయాల్సిందిగా కేంద్రానికి కోర్టు నోటీసులు ఇచ్చింది.మోడీ–ద క్వెశ్చన్ పేరుతో తీసిన ఈ డాక్యుమెంటరీ ప్రసారాన్ని నిషేధించ డంపై కోర్టు స్పందించి ఈ నోటీసులు జారీ చేసింది.

## బెల్ట్ షాపులపై ఉక్కుపాదం

- బెల్ట్ షాపు నిర్వాహకులు బైండోవర్
- లక్ష రూపాయల వ్యక్తిగత పూచీకత్తుపై మినహాయింపు
- మళ్ళీ బెల్ట్ షాపులు నిర్వహిస్తే జైలే






పాలేరు, అక్టోబర్ 17(తీన్మార్ న్యూస్): మండలంలో బెల్ట్ షాపుల నిర్వాహకులపై ఎక్సైజ్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా కూసుమంచి మండల పరిధిలోని కూసుమంచి, చేగోమ్మ, నరసింహులగూడెం, ముత్యాలగూడెం, బికారితండా ఐదు గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న 30 మందిపై సెక్షన్ 109 కింద బైండోవర్ కేసులు నమోదు చేసి విచారణ జరిపి నోటీసులు ఇచ్చారు. గత ఏడాది కాలంగా వారి గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్టు అనుమానిస్తున్న వారిపై కేసులు నమోదు చేసినట్టు నేలకొండపల్లి ఎక్సైజ్ ఎస్ఐ శంకర్ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం కేసు నమోదు అయిన వారికి తహశీల్దార్, ఎక్సైజ్ ఎస్ఐ శంకర్ బెల్ట్ షాపుల నిర్వాహకులకు నోటీసులు ఇచ్చారు. నోటీసులు తీసుకున్న వారు ఒక ఏడాది పాటు మరల బెల్ట్ షాపు నిర్వహించకపోతే లక్ష రూపాయల తిరిగి పొందవచ్చునని, లేకపోతే లక్ష రూపాయల జరిమానా లేదా జైల్ శిక్ష ఎదుర్కోవలసి వస్తుందనీ తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఎటువంటి మద్యం అమ్మకాలు జరిపిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక ఐదు గ్రామాలకు సంబంధించిన బెల్ట్ షాపుల నిర్వాహకులపై మాత్రమే కేసుకు నమోదు అయ్యాయి. మిగిలిన గ్రామాల్లో కూడా త్వరలోనే బెల్ట్ షాపుల నిర్వాహకులను గుర్తించి చర్యలు చేపట్టనున్నట్టు తెలుస్తోంది.

## బిఆర్ఎస్ పార్టీకి సుంకరి క్రాంతి కుమార్ రాజీనామా



నేరేడుచర్ల, అక్టోబర్ 17(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పెంచికల్ దీన్నేమాజీ సర్పంచ్ క్రాంతి నికేతన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సుంకర క్రాంతి కుమార్ టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని సోమవారం నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ కు పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గం లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సైదిరెడ్డి పోటీ చేయాలని ఆలోచించిన క్రమంలో కలిసి చదువుకున్న పాత మిత్రుడుగా అడిగిన తన మాటను గౌరవించి కమ్యూనిస్టు పార్టీ ఉద్దండుడు మాజీ ఎమ్మెల్యే ఆరిబండి లక్ష్మీనారాయణ మనవడిగా కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా మాజీ సర్పంచ్ గా సేవలందించి మిత్రుడు అడిగిన మాట కోసం అహర్నిశలు కష్టపడి గెలిచేందుకు సహకారం అందిస్తే అన్ని రకాలుగా మోసం చేశారని అలాంటి నాయకుడి కి మనసు చంపుకొని మళ్లీ సేవలందించ ఇష్టం లేకనే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయాల పట్ల మక్కువతో ఉన్నత చదువులు చదివి ఆరిబండి స్ఫూర్తితో సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజాప్రతినిధిగా మరి ఉన్నత పదవుల్లో ప్రజలకు సేవలు అందించాలన్న ఉద్దేశం తో రాజకీయాలకు వచ్చిన నాకు సరైన గుర్తింపు, గౌరవం లభించే (ఇచ్చే) రాజకీయ పార్టీలోకి వెళ్లేందుకు త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగులను సన్మానించిన శ్రీ కృష్ణ యాధవ సంఘం



పెబ్బేరు, అక్టోబర్ 17(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండల పరిధిలో ఇటీవల తెలంగాణా ప్రభుత్వం వెలువడించిన కానిస్టేబుల్ ఉద్యోగ పలితాలలో పెబ్బేరు మండల పరిదిలో అర్హత సాదించిన అంజనేయులు, సుప్రజ్యోత్స్న, సురేష్, ఉమామహేష్ లను అలాగే హెల్త్ డిపార్మెంమంట్లో ఉద్యోగం సాదించిన కారుపాకుల వెంకటేష్ లను శ్రీ కృష్ణ యాధవ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ జీవితంలో ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ముందు తరాలకు ఆధర్శంగా నిలుస్తూ వారి భవిష్యత్తుకు విలువైన సూచనలు ఇస్తూ మీ కుటుంబాలకు మన యాధవ కమ్యూనిటీకి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, 12వ వార్డ్ కౌన్సిలర్ సుమతీ ఎల్లయ్య, కేతన్ కుమార్ (డి.ఇ.), ఉపాధ్యాయులు దుర్గప్రసాద్, మోహన్ కుమార్ శ్రీ కృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు తొండ వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి నాగరాజు, రామకృష్ణ, మేకల ఎల్లయ్య, బుర్రమోని రాములు, వెంకట్ స్వామి, జి.వి.మహేష్, భగవంతు, నగేష్, మేకల నాగరాజు, బి.సి.వెంకటేష్, బాలరాం, రాజశేఖర్, మహేష్, రమేష్, జి.వి.రాఘవేంద్ర, కుర్వ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్ నిబంధనలు సడలించాలి

- వైన్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు రాంచందర్



ఆలేరు, అక్టోబర్ 17(తీన్మార్ న్యూస్): మద్యం వాపారులను ఎన్నికల నిబంధనల నుండి మినహాయింపు ఇవ్వాలని వైన్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు రాంచందర్ కోరారు. మంగళవారం ఆలేరు పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్యం విక్రయించిన తర్వాత షాపు నుండి అమ్మిన మొత్తాన్ని ఇంటికి తీసుకుపోయే క్రమంలో రూ.50,000/- మించి ఉంటే పోలీస్ తనిఖీల్లో స్వాధీనం చేసుకుంటున్నారని తెలిపారు. తాము విక్రయించిన డబ్బులు స్వాధీనం చేసుకోవడం వలన వ్యాపార కార్యకలాపాలకు చెల్లింపులు జరపలేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అధికారులు తమ ఇబ్బందులను గమనించి ఎన్నికల కమిషన్ ద్వారా మినహాయింపు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైన్స్ అసోసియేషన్ నాయకులు సుదగాని సత్య రాజయ్య, అరె పాండు, కొయ్యడి శ్రీనివాస్, గుడిసెల లింగం గౌడ్, జివిల్కపెల్లి వెంకటేష్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, వంటేరు రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వెలిదండ నాయకులు




గరిడేపల్లి, అక్టోబర్ 17(తీన్మార్ న్యూస్): గరిడేపల్లి మండలం, వెలిదండ గ్రామం లో పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల స్టీరింగ్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జాతీయ ఎన్నికల సభ్యులు మన నల్లమదా ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో చెనగాని సాంబయ్య ఆధ్వర్యంలో చెనగాని రామయ్య, ఎలుగురి నర్సింహారావు, శాంకూరి సూరయ్య, దూదిపాల వెంకన్న, ఆనంతు లింగయ్య, చెనగాని తిరుపయ్య, చెనగాని అర్జున్, పుల్లేమాళ్ళ సైదులు, గండు కనకయ్య, జీలకర్ర మాసయ్య, వల్లపూదాసు నర్సయ్య, కరెంగుల సతీష్, చెనగాని సైదులు, చెనగాని కేశాలు, మంగళగిరి జానయ్య, గుండెపూరి నాగయ్య, కమళ్ళ సైలెన్, గణమళ్ళ శేఖర్, మామిడి పర్వతాలు, పెండెం యల్లయ్య, గండు సైదులు, చెనగాని భాస్కర్, చెనగాని సైదులు( మల్లమ్మ) , ఆదురి రమేష్, కామాళ్ళ ప్రభాకర్, ఆదురి పెద్ద లింగయ్య, ఆదురి మల్లయ్య, గణమళ్ళ మరియన్న, ఇంకా కొంతమంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అయినారు ఇట్టి కార్యక్రమానికి పెద్ద ఎత్తున్న పాల్గొన్న గ్రామ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలకు మా ఉదయపూర్వక ధన్యవాదములు ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు ఆంజన్ రెడ్డి, గుండు రామాంజి గాడ్, యరగని నాగన్న, సీతారామ్ రెడ్డి, విజయ్, చంద్ పాషా, గుండు వీరస్వామి, మండల కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు, గ్రామ అధ్యక్షుడు చెనగాని సాంబయ్య, వంగల అంజయ్య చారీ, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్



- చల్లా శ్రీలత రెడ్డి

నేరెడుచర్ల, అక్టోబర్ 17(తీన్మార్ న్యూస్): భారతీయ జనతా పార్టీ స్టేట్ ఆఫీసులో మున్సిపల్ మాజీ కౌన్సిలర్, వైస్ చైర్మన్ చల్లా శ్రీలతా రెడ్డి జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ చేతుల మీదుగా పార్టీ కండువాను కప్పి భారతీయ జనతా పార్టీ లోకి ఆహ్వానించారు.

## భవాని మాలదారులకు అన్నదానం



ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 17(తీన్మార్ న్యూస్): మండలంలోని పల్లెర్ల గ్రామంలో భవానీ మాలదారులకు యాట వెంకటేష్ ఉపేంద్ర లు అన్నదానం చేశారు. గురుభవానిలు మాట్లాడుతూ అన్ని ధానాలలో అన్నదానం గొప్పదని వారి కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భవాని గురుస్వాములు ప్రవీణ్, వేణు, శశి, మల్లేష్, హరికృష్ణ, నగేష్, హరికిషన్, తరుణ్, భాను, చరణ్, సందీప్, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల పిల్లల ఉపకార వేతనాలకు దరఖాస్తులు ఆహ్వానం



- బీడీ కార్మికుల సంక్షేమ వైద్యాధికారి నిఖిల

ఆలేరు, అక్టోబర్ 17(తీన్మార్ న్యూస్): బీడీ కార్మికుల పిల్లలకు 2023–24 విద్యా సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ఉపకార వేతనాల కోసం నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలని ఆలేరు బీడీ కార్మికుల సంక్షేమ వైద్యాధికారి నిఖిల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం గుర్తించిన పాఠశాలలో 1 నుంచి10 వరకు చదువుతున్న విద్యార్థులు నవంబర్ 30లోగా ఇంటర్, డిగ్రీ, ప్రొఫెషనల్ కోర్సు చేసేవారు డిసెంబర్ 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరింత సమాచారం కోసం ఆలేరులోని బీడీ కార్మికుల సంక్షేమ వైద్యశాలలో సంప్రదించాలన్నారు.

## అస్తవ్యస్తంగా అంగన్‌వాడీ కేంద్రాలు



హనుమకొండ:ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయి. రూ.కోట్లు ఖర్చు చేస్తున్నాయి. మాతాశిశు మరణాలు తగ్గించడానికి కృషి చేస్తున్నాయి. అందులో భాగంగా అంగన్‌వాడీ వ్యవస్థను ఏర్పాటు చే శాయి. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందిస్తున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలు రావడం లేదు. జిల్లాలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను ప్రతినిధులు పరిశీలించారు. ఈ కేంద్రాలు అస్తవ్యస్తంగా కనిపించాయి. పౌష్టికాహారం సరిగా అందడం లేదు. మెనూ పాటించడం లేదు. చిన్నారులకు ప్రతిరోజూ గుడ్డు ఇవ్వాలి, కానీ నెలలో 15 రోజులు మాత్రమే ఇస్తున్నారని పలువురు వాపోయారు. హనుమకొండలోని నాగేంద్రనగర్ (బంధం చెరువు) కేంద్రంలో చిన్నారులు, గర్భిణులు కనిపించలేదు. ఎలాంటి వంట చేయలేదు. అంగన్‌వాడీ టీచర్, ఆయా కూడా లేరు. కేవలం కేంద్రాన్ని తెరిచి ఉంచారు.

# కులం,మతం లేకుండా అభివృద్ధి చేసుకుందాం

**- సిరిసిల్లను ఉరిసిల్లగా సమైక్య పాలకులు చేశారు**
**- గోడలపై ఆ రాతలు చూసి చలించిపోయాను**
**- సమైక్య రాష్ట్రంలో అప్పర్ మానేరు అడుగంటి పోయిందని బాదేసింది**

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17(తీన్మార్ న్యూస్): రాజన్న సిరిసిల్లలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూహౌ సిరిసిల్లలో నేతన్నలు ఆత్మహత్యలు చేసుకోవద్దనిగోడలపైన రాసిన రాతలను చూసి చలించిపోయానని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. సమైక్య రాష్ట్రంలో మనకు ఎందుకు ఈ బాధలు అని బాధపడ్డామని కేసీఆర్ గుర్తు చేశారు. నా 70 ఏండ్ల జీవితంలో సిరిసిల్లలో కనీసం ఓ 170 సార్లు తిరిగాను అని కేసీఆర్ గుర్తు చేశారు. ఇక్కడ బంధుత్వాలు, ఆత్మీయతలు, ఎంతో మంది నా క్లాస్‌మేట్స్ ఉన్న సిరిసిల్ల ఇది, హెలికాప్టర్‌లో వస్తుంటే అప్పర్ మానేరు నుంచి సిరిసిల్ల వరకు ఒక సజీవ జలధారగా మారింది. సంతోసంగా ఉంది. నేను చిన్నప్పుడు మోటార్ బైక్ మీద, సైకిల్ మీద ముస్తాబాద్ నుంచి వస్తే బ్రహ్మాండంగా అవునూర్ మానేరులో నీళ్లు కనిపించేవి. కానీ సమైక్య పాలనలో దుమ్ములేసే పరిస్థితి వచ్చింది. పోతుగల్ గ్రామం పైన గూడూరు అనే ఊరు ఉండేది. ఆ ఊరికి మా అక్కను ఇచ్చాం. అక్కడ అప్పర్ మానేరు కాలువలో నేను ఈత కొట్టాను. నా కండ్ల ముందే పోతగల్ గ్రామంలో 15 నుంచి 20 రైస్ మిల్స్ వచ్చాయి. సమైక్య పాలకుల దాడి, దోపిడీ పెరిగాక.. తాను సిద్దిపేట ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అవి మాయమైపోయాయని కేసీఆర్ పేర్కొన్నారు. సమైక్య రాష్ట్రంలో అప్పర్ మానేరు అడుగంటి పోయిందని కేసీఆర్ గుర్తు చేశారు. ఆ ప్రాజెక్టులోనే తెలంగాణ ఉద్యమ సభ జరిపిన పరిస్థితిని చూశాం. ప్రాణం పోయినా సరే రాష్ట్రం రావాలి. వచ్చిన




రాష్ట్రం సజీవ జలధారలతో కళకళలాడాలని కలలు కన్నాం. అప్పర్ మానేరు ఎండాకాలంలో కూడా మత్తడి దుంకుతుంటే సంతోషంగా ఉంది. ఉద్యమ సందర్భంలో జయశంకర్ సార్ నాతో కలిసి తిగిరిగేవారు. ఓరోజు మధ్య రాత్రి సిరిసిల్ల నుంచి హైదరాబాద్ వెళుతున్నాం. ఆత్మహత్యలు పరిష్కారం కాదు.. చావకండి అని రాయించారు. ఆ రాతలు చూసి కన్నీళ్లు పెట్టుకున్నాం. సమైక్య రాష్ట్రంలో మనకు ఎందుకు ఈ బాధలు అని బాధపడ్డాం. ఇక్కడ ఎంపీగా వస్తే ఆదరించి గెలిపించారు. ఒక రోజు హైదరాబాద్‌లో పేపర్ తిరిగేస్తే ఏడుగురు కార్మికులు చనిపోయారు. ఎంపీగా ఉన్న నేను చలించి, చేనేత పెద్దమనషులకు ఫోన్ చేసి పరిస్థితిని అడిగి తెలుసుకున్నాను. పార్టీ డబ్బుల ద్వారా యాబై లక్షల ఫండ్ సమకూర్చి దండం పెడుతా చనిపోవద్దు అని వేడుకున్నాను. కానీ పూర్తిహౌ ఆత్మహత్యలు ఆగలేదు.. కానీ కొంత ఉపశమనం లభించింది అని కేసీఆర్ తెలిపారు

బతుకమ్మ చీరలను కాలుస్తారా..? నేతన్నల కన్నీళ్లు తుడిచే గొప్ప పథకం అది బతుకమ్మ చీరలను కాలుస్తున్న నేతలపై ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అప్పుల పాలైన నేతన్నల కన్నీళు




తుడిచే గొప్ప పథకం అది అని కేసీఆర్ స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్లలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని కేటీఆర్ మీ ఎమ్మెల్యే కావడం మీరంతా అదృష్టవంతులు అని కేసీఆర్ పేర్కొన్నారు. చేనేత కార్మికుల సమస్యల విషయంలో నాపై పోరాటం చేసి వారికి కావాల్సిన అవసరాలు, మరమగ్గాలను ఆధునీకరించేందుకు డబ్బులతో ఇతర సదుపాయాలు తీసుకొచ్చారు. సిరిసిల్లలో చేనేత కార్మికుల పరిస్థితి మార్చి.. ఇవాళ చల్లగా బతికే పరిస్థితి తీసుకొచ్చారు. సోలాపూర్ ఎలా ఉంటదో సిరిసిల్ల అలా కావాలి. మీకు ఒక్క మాట హామీ ఇస్తున్నా. మళ్లీ మనవే గెలవబోతున్నాం. చేనేత కార్మికుల అవసరాలు తీర్చడానికి నేను ప్రభుత్వం మీ వెంట ఉంటది.. అని హామీ ఇస్తున్నానని కేసీఆర్ తెలిపారు. కొంత మంది దుర్మార్గులు ఉంటారని ప్రతిపక్షాలను ఉద్దేశించి కేసీఆర్ మండిపడ్డారు. నీచాతీ నీచంగా, రాజకీయం చేసే చిల్లరగాళ్లు ఉంటారు. చేనేత కార్మికులు బతకాలి. మరమగ్గాలు నడవాలి. అవన్నీ జరగాలంటే వారికి పని పుట్టించాలి. ప్రభుత్వమే ఆ బాధ్యత తీసుకోవాలి. బతుకమ్మ, రంజాన్, క్రిస్మస్ వంటి పండుగలకు ప్రభుత్వం ఉచితంగా బట్టలు అందిస్తోంది. కనీసం కోటి కుటుంబాలకు నిరుపేదలకు బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చాం. ఆ పథకం ద్వారా రూ. 300 కోట్లతో ఇక్కడ పరిశ్రమకు పని దొరుకుతోంది. పేదలకు బట్టలు అందుతున్నాయి. కానీ కొంత మంది దుర్మార్గులు ఆ చీరలను తీసుకుపోయి కాలవెట్టి మాకు ఈ చీరలు ఇస్తారా..? ఆ చీరలు ఇస్తారా..? అని అంటున్నారు. నిన్ను ఎవరు కట్టుకోమన్నారు.. ఎవరైనా బతిమాలిదారా..? లేక బెదిరించారా...? అని కేసీఆర్ నిప్పులు చెరిగారు. ఇక్కడ ఉరి పెట్టుకుని అప్పులపాలైన చేనేత కార్మికుల కన్నీళ్లు తుడిచే గొప్ప మానవతా దృక్పథంతో చేపట్టిన పథకం అది.



ఇక్కడ పని చేస్తున్న ఎమ్మెల్యే కేటీఆర్ ఆ పథకం ప్రతిపాదిస్తే.. కేబినెట్ ఆమోదించింది.. చేనేత కార్మికులను కాపాడుకోవాలని చేసుకున్నాం. కొందరు దుర్మార్గాల మాటలను నమ్మొద్దు, వినొద్దు అని కేసీఆర్ సూచించారు. అదే విధంగా ధరణి ని నిషేధిస్తాం అని కొందరు అంటున్నారు దాన్ని బంగాళాఖాతంలో వేద్దాం అని అనడం సిగ్గుచేటు అని ఎలాంటి అవకతవకలకు పాలుపోకుండా కౌలుకు ఇచ్చిన భూమిని హక్కులుహౌ వీఆర్వో ఎవరికిహౌరాస్తే వారికి మరేదీ కానీహౌ భూమి హక్కులు మారకుండాహౌబొటవేలి ముద్ర లేనిదే నేను కూడా మార్చలేను అని చెప్పారు మీ బొటవేలి ముద్ర లేనిదే రెవెన్యూ సెక్రెటరీ,జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్ లాంటి వారు కూడా మార్చలేరు అని మళ్ళీ దొంగల పాలన వస్తే వీఆర్వో వ్యవస్థ వచ్చి ఒకని భూమి ఇంకొకనికి చేస్తారు అని చెప్పుకుంటూ రైతులకోసమే ధరణి అని ధరణే లేకపోతే ఎన్నో హత్యలు జరిగేవని ఆదిలాబాద్ జిల్లాలోని గ్రామాలలో ఎకరం వేలల్లో ఉన్న ధర 25 లక్షలు పలుకుతుంది అలాంటిది కెలవలం బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమని కల్లబొల్లి మాటలు విని ఓటును వేరే పార్టీలకు వేస్తే కైలాశం ఆటలో పెద్దపాము మింగినట్టు అవుతుందని తలసరి ఆదాయం లో మొదటి స్థానంలో ఉన్నామని అదే విధంగా తలసరి విద్యుత్ విధానంలో ప్రథమ స్థానం అని ఇంటింటికి మంచి నీళ్ళు ఇచ్చేది దేశం లోని మన తెలంగాణ అని రామారావు (కేటీఆర్) గురించి నాకన్నా ఎక్కువ మీకే బాగా తెలుసు అని రానున్న ఎన్నికలల్లో కారు గుర్తుకు ఓటువేసి రామారావు ని గెలిపించాలని మ్యానిఫెస్టోలో అంశాలను అన్నిటిని టెబుచ్చా తప్పకుండా అమలుచేస్తాం అని కేసీఆర్ గారు సిరిసిల్లా బహిరంగసభలోహౌప్రసంగిస్తూ చెప్పారు ఇట్టి కార్యక్రమంలో మధుసూదనాచారి,ఎమ్మెల్సీ ఎల్ రమణ కేటీఆర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, చొప్పదండీ ఎమ్మెల్యే రవిశంకర్, జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, జడ్పి ఛైర్మెన్, మరియు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రామన్నపేట లో బిఆర్ఎస్ ప్రచారం షురూ

**- అభివృద్ధి,సంక్షేమాన్ని చూసి ఆదరించండి..**
**- ఓట్ల కోసం వచ్చే నాయకులను నమ్మొద్దు**
**- నకిరేకల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య**
**- రైస్ మిల్లు నుండి సుభాష్ సెంటర్ వరకు ప్రచారం**

రామన్నపేట, అక్టోబర్ 17(తీన్మార్ న్యూస్):!అభివృద్ధి,సంక్షేమాన్ని చూసి ఆదరించాలని,రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు గెలిపించాలని నకిరేకల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య కోరారు. రామన్నపేట పట్టణ కేంద్రంలో మంగళవారంఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుభాష్ సెంటర్లో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ....ఎవరు ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పినా పట్టించుకోవద్దని పనిచేసే వారికే ప్రజలు అవకాశం ఇవ్వాలని తెలిపారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. పట్టణ కేంద్రంలో లక్షలాది రూపాయల నిధులతో సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, పట్టణ రూపురేఖలు మార్చుకోవడం కోసం 8 కోట్ల 50 లక్షలు ప్రధాన రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించామని తెలిపారు. వచ్చే ఐదు సంవత్సరాల కాలంలో రామన్నపేటని ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దే బాధ్యత నాదని ప్రజలకు హామీ ఇచ్చారు. గతంలో జరిగిన అభివృద్ధిని, ఇప్పుడు జరిగిన అభివృద్ధిని ప్రజలు ఒకసారి చూడాలన్నారు.ఏ రాష్ట్రంలో లేనన్ని సంక్షేమ పథకాలను



తెలంగాణలో అమలు చేసిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కేవలం ఎన్నికల కోసం, ఓట్ల కోసం వచ్చే నాయకులను నమోవొద్దని అభివృద్ధి, సేవ చేసే వారికి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం యాదవ్, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, బిఆర్ఎస్ ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడారి స్వామి యాదవ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, బిఆర్ఎస్ మండల కార్యదర్శి పోషబోయిన మల్లేశం, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పోతరాజు సాయి, జాడ సంతోష్, సర్పంచులు గుత్త నర్సిరెడ్డి, ఉప్పు ప్రకాష్, బందెల యాదయ్య, కోళ్ల స్వామి, మెట్టు మహేందర్ రెడ్డి, చెరుకు సోమయ్య, అప్పం



లక్ష్మీనరసింహ, ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, గొరిగె నరసింహ, దోమల సతీష్, ఎండి ఆమీర్, ఉపసర్పంచ్ పొడిచేటి కిషన్, నాయకులు పున్న జగన్మోహన్, బందెల రాములు, అంతటి రమేష్ గౌడ్, బద్దుల రమేష్ యాదవ్, జంగిలి నరసింహ యాదవ్, పున్న వెంకటేశం, గోగు సతయ్య యాదవ్, కన్నెబోయిన ఐలయ్య, రామిని రమేష్, బొడ్డు అల్లయ్య, ఎండి ఇనాయత్, లవణం రాధిక, బడుగు రఘు, ఎండి అస్లాంబేగ్, ఎండి నాజర్, కోళ్ల కిషన్, బొక్క పురుషోత్తం రెడ్డి, పోలెబోయిన నర్సింహా, ఆవుల నరేందర్, సల్ల సత్య ప్రకాష్, నోముల శంకర్, దుండగుల సమ్మయ్య, ఆముద లక్ష్మణ్, జాల అమరేందర్ రెడ్డి, బొలుగుల కృష్ణ, శివరాత్రి కుమార్, చెరుకు ఉపేందర్, కల్లూరి నరేష్, బాసాని రాజు, గాదె శ్రీకాంత్, గాదె రాము, కుక్కు సాయి, శివ, రెహమాన్, కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాల తొలగింపు




తాండూర్: మండలంలోని రేచిని రైల్వేస్టేషన్ జాతీయ రహదారి పక్కన ప్రభుత్వ భూమిలోని 612 సర్వే నంబరులో నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేయాలని అదనపు కలెక్టర్ మధుసూ దన్ నాయక్ పేర్కొన్నారు. రేచినిలో ప్రభుత్వ భూమిలో నిర్మిం చిన అక్రమ కట్టడాలను పరిశీలించి మాట్లాడారు. సెలవు దినాల్లో కొందరు అక్రమార్కులు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ప్రభుత్వ భూమిలో ఏర్పా టు చేసిన ఫెన్సింగ్, ఇతర సామగ్రిని తహసీల్దార్ కార్యాలయానికి తరలిం చారు. అనంతరం తాండూర్‌లో మన ఊరు మన బడిలో భాగంగా చేపడుతున్న పనులను పరిశీలించారు. త్వరలో పదో తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఎలా సన్నద్ధం కావాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలన్నారు. తహసీల్దార్ కవిత, ఆర్ఐ ఎజాజుద్దీన్, కార్యదర్శి తపస్ , రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## భగీరథ లైన్ల కోసం

# కాలనీవాసుల వినతులు



నాగర్‌కర్నూల్:కొత్తగా ఏర్పడిన కాలనీలకు మిషన్ భగీరథ లైన్లు ఏర్పాటు చేయలేదు. కాలువలు లేక మురుగు ఖాళీ స్థలాల్లో నిల్వగా మారుతుండగా కొన్ని చోట్ల రహదారులపైనే పారుతోంది. జిల్లాలో నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి పురపాలికలో కొత్త కాలనీలో ఏర్పడుతు న్నాయి. వీటితో పాటు మండల కేంద్రాలు, పెద్ద గ్రామాల్లో కొత్త ఇళ్ల నిర్మాణాలు పెరిగాయి. ఆయా కాలనీలకు ముందస్తు ప్రణాళికలు లేకపో వడంతో వసతులు కరయ్యాయి. మిషన్ భగిరథ పైపు లైన్లు లేకపోవడంతో తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయి. బోర్లపైనే ఆధారపడాల్సి వస్తోంది. వేసవి కాలంలో సమస్యలు అధికమయ్యే అవకాశం ఉంది. కొత్త కాలనీల్లో తాగునీరు, విద్యుత్తు, మరుగు కాలువలు, రహదారుల వంటి మౌలిక వసతులను కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. జిల్లా కేంద్రంలో 35 కిలోమీటర్ల పైపు లైన్లు అవసరం. నాగర్‌కర్నూల్ పురపాలిక పరిధిలో కొత్త కాలనీలు అధికంగా ఏర్పడుతున్నాయి. జిల్లా కేంద్రంగా మారిన తర్వాత ఇళ్ల నిర్మాణాలు అధికమయ్యాయి. పట్టణానికి సమీపంలో కొల్లాపూర్ చౌరస్తా వద్ద కొత్తగా పెద్ద కాలనీ ఏర్పడి జంక్షన్‌గా మారింది. అక్కడే కొత్త కలెక్టరేట్ నిర్మాణం, జిల్లా పోలీస్ కార్యాలయ సముదాయం తదితర ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటవడంతో ఆ కూడలి చుట్టుపక్కన ఇళ్లను అధికంగా నిర్మించుకుంటున్నారు. ఆయా ప్రాంతాల్లో మురుగు కాలువ వ్యవస్థ లేదు. మిషన్ భగీరథ లైను ఎక్కడా లేదు. కొత్తగా ఏర్పా టయ్యే కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో మహేంద్రనాథ్ చౌరస్తా ఉంది. చౌరస్తా చుట్టూ ఇళ్ల నిర్మాణాలు చేసుకుంటున్నారు. మురుగు కాలువలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలోని బీసీ వెనకభాగంలో ఏర్పడిన కాలనీ, డిపో సమీపంలో, శ్రీపురం రోడ్డు, నాగనూల్ రోడ్డులో ఏర్పడిన కాలనీలకు పైపు లైన్లు లేవు. కొత్తగా 30 కిలోమీటర్లు భగీరథ పైపు లైన్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. నాగర్‌కర్నూల్ మండలంలోని తూడుకుర్తి గ్రామంలోనే కొత్తగా నిర్మించుకున్న వంద ఇళ్లకు భగీరథ నీటి సరఫరా లేదు ఇందుకు కారణమని అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. కల్వకుర్తి పురపాలిక పరిధిలో విస్తృతంగా కాలనీలు ఏర్పడుతున్నాయి. హైదరాబాద్‌కు దగ్గరగా ఉండటం తో కొత్త ఇళ్ల నిర్మాణాలు అధికంగానే ఉన్నాయి. కొన్ని కాలనీల్లో వసతులు కల్పించి ఇళ్లను నిర్మిస్తున్నా.. ఇప్పటికీ భగీరథ లైన్లు ఏర్పాటు చేయలేదు. హైదరాబాద్ రోడ్డులోని కొత్త శివారులో ఉన్న కాలనీలు, జేపి నగర్‌కు వెళ్లే దారిలో ఉన్న కాలనీలు భగీరథ పైపు లైన్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. అచ్చంపేట పట్టణంలో సాయినగర్ కాలనీ పరిసర ప్రాంతాల్లోనూ భగీరథ పైపులైన్లకు ఎదురుచూపులు తప్పడం లేదు.

# సర్కారు బడికి గ్రంథాలయ హంగు

అచ్చంపేట: విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం మన ఊరు – మనబడి పథకంలో ఎంపికైన పాఠశాలలకు గ్రంథాలయాలను మంజూరు చేసింది. మూడు రోజుల క్రితం ఎంపిక చేసిన పాఠశాలలకు పుస్తకాలు, చెక్క బీరువాలు, జంఖానాలు సరఫరా చేశారు. ఈ నెల 21న గ్రంథాలయాల నిర్వహణపై ఎంపికైన పాఠశాలల ఉపాధ్యాయులకు జిల్లా స్థాయిలో శిక్షణ ఇచ్చారు. ఉమ్మడి పాలమూరు జిల్లా లోని 167 పాఠశాలలకు గ్రంథాలయాలను మంజూరు చేశారు. మొత్తం పుస్తకాలు 40,080 పాఠశాలలకు సమకూరడం విశేషం. విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే చదవడంపై ఆసక్తిని పెంపొందించేందుకు పాఠశాల విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. మొదటి విడతలో గ్రంథాలయాలు మంజూరైన ఒక్కో పాఠశాలకు 240 పుస్తకాలను అందజేశారు. జాతీయ పుస్తక ట్రస్ట్ ద్వారా 120, రూమ్ టు రీడ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా మరో 120 పుస్తకాలు సరఫరా చేశారు. ఇందులో 12 పెద్ద పుస్తకాలతో పాటు 7 గోడ పత్రికలను అందజేశారు. ఆరు రంగుల్లో ఉండే ఈ పుస్తకాలను భద్రపరిచేందుకు అరలు కలిగిన చెక్క బీరువాలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థులు కథల పుస్తకాలు చదివి వాటిని అవగాహన చేసుకునేలా ఉపాధ్యాయులు




శ్రద్ధ తీసుకోనున్నారు. చదివిన అంశాలను ఎంత వరకు ఆకలింపు చేసుకున్నారన్న విషయాన్ని పరిశీలిస్తారు.
విద్యార్థులతో కథలు చెప్పించి వారు వేదికలపై మాట్లాడేలా తీర్చిదిద్దుతారు. కథలో ముగింపు ఎలా ఉండనుందో ఊహించి చెప్పమని ప్రోత్సహించి వారిలోని సృజనాత్మకతను వెలికి తీస్తారు. కథలను చదివిన తరువాత నిర్వహించాల్సిన కృత్యాలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. ఎంపిక చేసుకున్న పుస్తకం, దాన్ని ఎంపిక చేసుకోవడానికి గల కారణాలను వివరించమంటారు. కథలోని నీతిని చెప్పమని విద్యార్థులను ప్రోత్సహిస్తారు.

# మహిళలకు వడ్డీ లేని రుణాలు


మహబూబాబాద్,మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యుల నాలుగేళ్ల నిరీక్షణ ఫలించింది. స్వయం సహాయక సంఘాల్లోని మహిళా సభ్యులకు వడ్డీలేని రుణాలు (వీఎల్ఆర్) అందిస్తామన్న ప్రభుత్వం హామీ నెరవేర్చింది. పురపాలక సంఘాల్లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, గ్రామీణ ప్రాంతాల్లో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా సంఘాల సభ్యులు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను క్రమం తప్ప కుండా చెల్లించిన వారికి ప్రభుత్వం వడ్డీ రాయితీ ప్రకటించింది. ఆయా సంఘాలకు తామే వడ్డీని చెల్లిస్తామన్న ప్రభుత్వం నాలుగేళ్ల నుంచి వడ్డీని చెల్లించకపోవడంతో సభ్యులు వారు తీసుకున్న రుణాల కిస్తీలతో పాటు వడ్డీని చెల్లిస్తూ వచ్చారు. 2018–19 ఆర్థిక సంవత్సరం వరకు కొన్ని సంఘాలకు గతంలో ప్రభుత్వం చెల్లించింది. మిగిలిన వారికి కూడా వడ్డీ రాయితీని ఇవ్వాలంటూ వచ్చిన ప్రతిపాదన లతో ప్రభుత్వం ఇటీవల జిల్లాలోని 25,733 సంఘాలకు 2018–19, ా యితీని విడుదల చేసింది. దీంతో మహిళా సభ్యుల్లో ఆనందం వ్యక్తమ వుతోంది. ఇప్పటి వరకు 90 శాతం మహిళా సంఘాల ఖాతాల్లో వడ్డీ రాయితీ జమ కావడంతో నేటి వరకు వారు బ్యాంకులకు చెల్లించిన వడ్డీ తిరిగి లభించడం మహిళలకు ఊరటనిస్తోంది.

# ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలి

**- ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకావాలి**

**- తగు చర్యలు తీసుకోవాలని సూచన**

**- జిల్లా కలెక్టరు జెండగే హనుమంతు కొండిబా**




భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17(తీన్మార్ న్యూస్): ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని, ప్రతి ఒక్క ఓటరు తప్పని సరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, దానికి తగు చర్యలు అధికారులు తీసుకోవాలని మంగళవారం నాడు జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జెడింగే హనుమంతు కోడింబా సెక్టార్ అధికారుల విధి విధానాల హ్యాండ్ బుక్స్ లోని నియమాలను, మార్గదర్శకాల పట్ల క్షుణంగా అవగాహన కలిగి వుండాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించి వల్నరబుల్ మ్యాపింగ్ చేయాలని, ఓటర్లను ప్రభావితం చేసే అవకాశాలు ఉన్న చోట తరచూ సందర్శించాలని, బెదిరింపులకు పాల్పడిన వారిపై నిఘా పెట్టడం చేయాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి బూత్ లెవల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఓటర్లకు అవగాహన కలిగించేలా పని చేయాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా కార్యాచరణ ఉండాలని తెలిపారు. పోలింగ్ సజావుగా జరుగాలంటే పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు తప్పనిసరిగా కల్పించాలని, బూత్ లెవల్ అధికారుల సమన్వయంతో ర్యాంప్, మంచినీరు, విద్యుత్ సౌకర్యం, ఫర్నీచర్, టాయ్లెట్స్ తప్పనిసరిగా ఉండేలా క్షేత్రస్థాయిలో పోలింగే కేంద్రాలను తనిఖీ చేసి వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాలలో వెబ కాస్టింగ్ కోసం కోసం సరైన విద్యుత్ సౌకర్యం ఉండేలా చూడాలని, వసతులు కల్పించిన అనంతరం పూర్తి వసతులు ఉన్నాయని ధృవీకరణ నివేదిక సమర్పించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ఓటరు టర్న్ అవుట్ మీద శ్రద్ధ పెట్టాలని, ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ వంద శాతం అమలయ్యేలా చూడడం, పోలింగ్ రోజున చేయవలసిన పనులు, ఓటు వేసేందుకు వచ్చేటప్పుడు తేవలసిన 12 రకాల గుర్తింపు కార్డులపై ప్రచారం, పోలింగ్ స్టేషన్ లోపల, పోలింగ్ స్టేషన్ బయట చేపట్ట వలసిన నిబంధనలు, పోలింగ్ రోజున పోలింగుకు 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ చేయు విధానం,






పోలింగ్ ఏజెంట్లు ఉండేలా చూడడం, తదితర అంశాల పట్ల అవగాహనతో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు వంద శాతం ఎన్నికల కమీషన్ నిబంధనలను పాటించాలని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలను ఉల్లంఘించకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవగాహన కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఎ. భాస్కరరావు, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేదర్, కలెక్టరేటు పరిపాలన అధికారి జగన్, జిల్లా ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, సిబ్బంది పాల్గొన్నారు.

# 'ధరణి' సమస్యలను పరిష్కరించాలి



నిర్మల్ : నిర్మల్ జిల్లాలో ప్రభుత్వం ద్వారా రైతులకు ధరణి పోర్టల్‌లో సమస్యలను గుర్తించి సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయాలని నిర్మల్ కలెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి జిల్లా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టర్‌కార్యాలయంలో సాయంత్రం ధరణి పోర్టల్, రెవెన్యూశాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాలపై సమీక్ష నిర్వహించారు.

నిర్మల్ జిల్లాలో ధరణి పోర్టల్‌లో వచ్చిన అర్జీలు, పరిష్కరించాల్సిన అర్జీలు, పెండింగ్‌లో ఉన్న వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలను వెం టనే పరిష్కరించాలని సూచించారు. అన్ని గ్రామా ల్లో తహసీల్దార్లు ప్రభుత్వ పథకాలపై పర్యవేక్షణ చేయాలని తెలిపారు. కంటి వెలుగు పథకం సమర్థవంతంగా అమలయ్యేలా చూడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్వో లోకేశ్, ఆర్డీవో స్రవంతి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# బడులకు తప్పనున్న విద్యుత్తు బిల్లుల భారం



జనగామ :జిల్లాలోని 23 పాఠశాలలకు సౌర విద్యుత్తు సదుపాయం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతానికి పది బడుల్లో అమర్చనున్నారు. నెట్ మీటర్లు అమర్చడమే తరువాయి అని రెడ్కో అధికారులు చెబుతున్నారు. ప్రతి పాఠశాలలో రెండు కిలోవాట్స్ విద్యుత్తు అందించే సౌర విద్యుత్తు ఉత్పత్తి పరికరాలను అమరిస్తే.. పాఠశాల అవసరాలకు పోగా మిగతా విద్యుత్తును గ్రిడ్‌కు అమ్ముకోవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.నిత్యం మధ్యాహ్న భోజనం, ఏడాదికో సారి రెండు జతల దుస్తులు, ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ వివరాలు నెలవారీగా సమర్పించే వివిధ రకాల సమాచారాన్ని ప్రధానోపాధ్యాయు లు తమ చరవాణి ద్వారా లేదా పాఠశాలల్లోని కంప్యూటర్ల ద్వారా ఉన్నతాధికారులకు అందిస్తున్నారు. డిజిటల్ తరగతుల నిర్వహణతో కూ డా విద్యుత్తు వినియోగం పెరిగి నెలకు కనీసం రూ.2,000 విద్యుత్తు బిల్లు చెల్లించాల్సి వస్తోందని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చెబుతున్నారు. ఈ బిల్లులను ప్రభుత్వమే భరిస్తే లేదా రద్దు చేస్తే.. మిగులు సొమ్మును పాఠశాలలో భౌతిక వసతుల కల్పనకు వెచ్చిస్తామని చాలా కాలం నుంచి ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు. విద్యుత్తు బిల్లుల భారాన్ని తగ్గించుకునేందుకు.. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన ఉన్నతపాఠశాలల్లో సౌర విద్యుత్తు ప్లాంట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. జిల్లాలోని 23ఉన్నతపాఠశాలల్లో వీటిని అమర్చాలని రెడ్కోకు సూచించింది. ఒకే సారి అన్ని బడుల్లో అమర్చడం సాధ్యం కాదని.. ఈ సంవత్సరం 33 శాతం బడుల్లో అమర్చడానికి రెడ్కో ముందుకొచ్చింది. ఇందులో భాగంగా పది పాఠశాలల్లో వీటి అమరిక పూర్తయింది. ఎంపిక చేసిన పాఠశాలల్లో రెండు కిలోవాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసే సౌర పరికరాలను అమర్చారు. పాఠశాల అవసరాలకు రోజుకు రెండు యూనిట్ల విద్యుత్తు వాడుకున్నా మిగులు విద్యుత్తును గ్రిడ్‌కు అమ్ముకోవచ్చు. ఇది పాఠశాలలకు ఆర్థిక ప్రయోజనం. ఎలాంటి విద్యుత్తు బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఇందుకయ్యే రూ.లక్షను ప్రభుత్వం అందిస్తుంది. నెట్ మీటర్లు అమర్చాల్సిన బడులివి..

శివునిపల్లి,మల్కాపూర్, ఖిలాషా పూర్, ధర్మకంచ, పాలకుర్తి, ఇప్పగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలు, జనగామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో సౌరఫలకాల అమరిక పూర్తయి నెట్ మీటర్ల బిగింపునకు సిద్ధంగా ఉన్నాయి. మరో రెండు పాఠశాలల్లో పనులు పురోభివృద్ధిలో ఉన్నాయి. సౌరవిద్యుత్తు సేవల వినియోగంతో ఆరోగ్యకరమైన విద్యుత్తు అందుతుంది. పాఠశాల అవసరాలకు వాడుకోగా మిగిలిన విద్యుత్తును గ్రిడ్‌కు అమ్ముకోవచ్చు. ప్రతి పాఠ శాలకు నెలకు కనీసం రెండు వేల రూపాయలు ఆదా అవుతాయి. విద్యుత్తు అవసరాల డిమాండును బట్టి ఉచితంగా సౌర సేవలను వినియోగించుకోవచ్చు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా మిగతా పాఠశాలల్లో ప్లాంట్లను బిగిస్తాం.

# రిజిస్ట్రేషన్ల ఆదాయ లక్ష్యం అధిగమించేనా




అనంత :జిల్లాల పునర్విభజన కారణంగా రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం శ్రీ సత్యసాయి జిల్లాలో కాస్త పెరిగింది. అనంతపురం జిల్లాతో పోల్చితే 11 శాతం ఎక్కువగా ఉంది. ఆర్థిక సంవత్సరం ఈ నెలతో ముగుస్తుంది. రిజిస్ట్రేషన్ల శాఖకు కేటాయించిన ఆదాయ లక్ష్యాలు అధిగమించడం కష్టంగానే ఉంది. గతేడాదితో పోలిస్తే అనంతపురం జిల్లా ఆదాయం కొంత మెరుగైనా....వందశాతం అధిగమించే పరిస్థితి కనిపించడంలేదు. పుట్టపర్తి జిల్లా కేంద్రం కావడంతో అక్కడ భూముల క్రయవిక్రయాలు ఊపందుకున్నాయి. అనంతపురం, అనంతపురం గ్రామీణం, తాడిపత్రి, కళ్యాణదుర్గం, గుంతకల్లు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో గతం కన్నా ఆదాయ లక్ష్యాల్లో కొంత మెరుగైంది.అనంత జిల్లాలో 12, శ్రీసత్యసాయి జిల్లాలో 9 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. సత్యసాయి జిల్లాకు ఫిబ్రవరి మాసాంతానికి 95 శాతం ఆదాయం లభించింది. ఈసారి రూ.155 కోట్ల ఆదాయ లక్ష్యం నిర్దేశించగా...ఫిబ్రవరి వరకు రూ.146.11 కోట్లు వచ్చాయి. గతేడాది రూ.145 కోట్లకు గాను రూ.176 కోట్ల ఆదాయం వచ్చింది. వందశాతం లక్ష్యం అధిగమిస్తుందా లేదా అన్నది కొద్దిరోజుల్లోనే తేలుతుంది. ఇప్పటి వరకు 67,742 దస్తావేజులు రిజిస్ట్రేషన్ జరిగాయి.అనంత జిల్లాకు రూ.288.26 కోట్ల ఆదాయ లక్ష్యం నిర్దేశించగా.. మొత్తం 1.05 లక్షల దస్తావేజుల రిజిస్ట్రేషన్‌తో రూ.240.63 కోట్లు ఖజానాకు జమైంది. లక్ష్యంలో 83.48 శాతం ఆదాయం సమకూరింది. వందశాతం పూర్తయ్యే అవకాశాలు ఇక్కడ కనిపించలేదు. భూముల విలువలు పెరగడంతోపాటు కరోనా ప్రభావంతో రియల్‌ఎస్టేట్ రంగం కుదేలైంది. దీంతో ఆశించిన స్థాయిలో ప్రభుత్వానికి ఆదాయం లభించలేదు. మాసాంతానికి లక్ష్యాలకు చేరువయ్యే పరిస్థితి ఉంది. రెండు జిల్లాల ఆదాయం కలిపితే 87 శాతం ఉంది. మరో 13 శాతం లభిస్తే వందశాతం లక్ష్యాలు అధిగమించవచ్చు. ఈనెలలో రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున ఆదాయం రావచ్చని భావిస్తున్నాం.

# భూసారం.. నిర్ధారణలో నిస్సారం



నరసరావుపేట : వరుసగా పంటలు సాగు చేసే క్రమంలో రసాయన ఎరువులు వాడకం వల్ల నేలలో కొన్ని మార్పులు చోటుచేసుకుంటాయి. భూమిలో మూలకాలు ఎంత మేరకు ప్రభావితం అవుతున్నాయి. ఏ పోషకాలు క్షీణించి ఏమి లోపించాయనే అంశాలు భూసార పరీక్షల ద్వారా తెలుస్తాయి. దీని ఆధారంగానే ఏ పంటలు వేసుకోవాలో కూడా నిర్ణయించుకోవచ్చు. ప్రధాన పోషకాలైన నత్రజని, భాస్వరం, పొటాష్ పరిమాణాల్లో మార్పులను గ్రహించవచ్చు. ఇంతటి కీలకమైన పరీక్షలు మూడేళ్లుగా చేయకపోవడంతో భూమిలో పోషకాలకు సంబంధించి రైతులకు సమాచారం తెలియడం లేదు. సూక్ష్మపోషకాల లోపంతో పంట దిగుబడులపై ప్రభావం పడుతోంది. పంటలు వేయడానికి ముందుగా భూసారం పరిస్థితిని తెలుసుకోవడం అత్యంత అవసరం. భూమి ఆరోగ్యాన్ని సూచించే పరీక్షలు క్రమంగా చేయించుకోవాలి. వేసవి కాలంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యక్రమంగా చేపట్టి.. ఖరీఫ్ సీజన్ మొదలయ్యే సమయానికి రైతులకు ఫలితాలు అందించాలి. గత మూడేళ్లుగా భూసార పరీక్షలపై వ్యవసాయ శాఖ శీతకన్ను వేసింది. ప్రస్తుతం రబీ పంటలు కూడా చేతికందే సమయం ఆసన్నమైంది. రెండు నెలలపాటు వేసవిలో పొలాలు ఖాళీగా ఉంటాయి. దీంతో భూసార పరీక్షలు చేయించడానికి అనువైన సమయమిది. భూసార ప్రయోగశాలల్లో యంత్రాలు, పనిముట్లు ఉపయోగంలో ఉంచటం.. మట్టి నమూనాలు సేకరణ, తరలింపు, పరీక్షించడం.. ఫలితాలను రైతులకు చేర్చటానికి అవసరమైన ముందస్తు కార్యాచరణ సిద్ధం కాలేదు. నేలలోని మూలకాల తీరుతెన్నులను, భూమి ఆరోగ్యాన్ని నిర్ధారించుకుని.. అవసరమైన పోషకాలను అందజేయడానికి భూసార పరీక్షలు అవసరం. ప్రతి మూడేళ్లకొకసారి ఈ పరీక్షలు తప్పనిసరిగా చేయించాలి. వరుసగా పంటలు సాగు చేస్తున్నందున మూలకాల స్థితిలో మార్పులు చోటుచేసుకుంటాయి. 2020 నుంచి భూసార పరీక్షలు మరుగున పడ్డాయి. పలు కారణాలతో ప్రభుత్వం దీనిని ప్రాధాన్యం తగ్గిస్తోంది. చాలాచోట్ల పరీక్షలకు ఉపయోగించే యంత్ర పరికరాలు మరమ్మతుకు గురయ్యాయి. వీటిని బాగు చేయించుకుంటేనే పరీక్షలు జరపడానికి వీలవుతుంది. గతంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో 80వేల వరకు నమూనాలు సేకరించి విశ్లేషించి రైతులకు ఫలితాలు అందించేవారు. బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వాణిజ్య పంటల సాగుతో రసాయనిక ఎరువులు వాడకం ఇటీవల గణనీయంగా పెరిగింది. దీనివల్ల భూమి భౌతిక స్థితిలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. నేలతో సేంద్రియ కర్బనం తగ్గిపోవడంతో గుల్లబారే లక్షణాన్ని క్రమంగా కోల్పోయి గట్టి పడుతోంది. డెల్టా ప్రాంతంలోని మాగాణి భూముల్లో కూడా ఇటీవల కాలంలో ఈ సమస్య తీవ్రమైంది. ఎరువుల ధరలు పెరగడంతో యూరియాను విచ్చలవిడిగా వాడటం వల్ల చీడపీడలకు అస్కారం పెరుగుతోంది. ఇలాంటి ప్రతికూల పరిస్థితులన్నీ తొలగిపోవాలంటే తక్షణమే భూసార పరీక్షలు చేయించుకుని ఫలితాలకు అనుగుణంగా ఎరువులు చల్లుకోవాల్సిన అవసరం ఉందని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. నేలలో సహజంగా ఉన్న పోషకాల స్థాయిని తెలుసుకుని సాగు చేసే పంటలకు ఎరువుల మోతాదును నిర్ణయించుకోవచ్చు.

# నిబంధనలు బేఖాతర్-యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు



మునుగోడు,:మునుగోడులో నిబంధలకు పాతర వేస్తున్నారు. అనుమతి లేకుండా యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా సంబంధిత శాఖాదికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. వ్యవసాయ భూముల్లో కొందరు వ్యాపార సముదాయాల కోసం అక్రమంగా నిర్మాణాలు సాగిస్తున్నారు. పభుత్వ నిబంధనలను గాలికి వదిలేసి అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా చేపడుతున్నా సంబంధిత శా ఖ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రధాన రహదారు ల వెంట సాగు భూముల్లో అనుమతులు లేకుండానే అక్ర మార్కులు ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారులు కన్నెత్తి చూడటం లేదన్న ఆరోపిస్తున్నారు. దీనికి మునుగోడులో అక్రమ నిర్మాణాలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. మునుగోడులోని భూముల ధరలకు ఇటీవల రెక్కలు వచ్చాయి. ప్లాట్లు ఒక గజానికి ప్రధాన కూడలి స్థలాల్లో రూ.20వేలు, నివాసాలకు దూరంగా, లోపటికి ఉన్న స్థలాలకు రూ.5 వేల లోపు పలుకుతుంది. ఇటీవల ఒక్కసారిగా భూముల ధరలు 5 నుంచి 10 రెట్లు అమాంతం పెరిగింది. భూములకు డిమాండ్ పెరగడంతో వ్యాపారులు మా ర్కెట్ ధరలకు అనుగుణంగా తక్కువ ధరకు వచ్చే సాగు భూములపై దృష్టి సారించారు. దీంతో వ్యవసాయానికి సంబంధించిన ప్రైవేటు భూములతో పాటు ప్రభుత్వ భూములను సైతం వదిలి పెట్టకుండా క్రయ విక్రయాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాపార సముదాయాలను అక్రమంగా నిర్మిస్తున్నారని పలువు రు ఆరోపిస్తున్నారు. ఈ పనులు రా త్రివేళల్లో చకచక సాగుతున్నాయని పేర్కొంటున్నారు. ప్రధాన రహదారుల నుంచి వివిధ స్థాయిల అధికారులు ప్రతినిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. కానీ అక్రమ నిర్మాణ పనులను కనీసం కన్నెత్తి చూడకపోవటంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అక్రమ పనులతో కోట్లాది రూపాయల స్వప్రయోజనాలు పొందుతున్న అక్రమార్కులతో అధికారులు చేతులు కలిపినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణ పనులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఏ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలన్నా అందుకు సంబంధించి అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలి. వ్యవసాయ భూముల్లో నిర్మాణాలు చేయాలంటే ని బంధనల ప్రకారంముందుగా ఆ భూములను వ్యవసాయేతర భూములుగా మార్పు చేయాల్సి ఉంటుంది. అందుకు రెవెన్యూ అధికారుల ద్వారా నాలా అనుమతులు పొందాలి. ప్రభుత్వ భూ ముల్లో మాత్రం నిర్మాణా లకు ఎలాంటి అనుమతులు లేవని నిబంధనలు ఉన్నాయి. అందుకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టప్రకారం చర్యలు ఉంటాయి.

# ఆశలన్నీ పొగాకు ధరపైనే..



గోపాలపురం: ఎంతో శ్రమించి, రూ.లక్షలు పెట్టుబడి పెట్టి సాగుచేసిన పంట అమ్మకానికి వచ్చేసరికి ఆశించిన ధర లేక రైతు దిగాలు చెందుతున్నాడు. ఎంతో కష్టపడి పండించిన పంట అమ్మకానికి వెళ్లిన తర్వాత వ్యా పారి నిర్ణయించిన ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి. గతేడాది అనుకున్న దాని కంటే ఎక్కువ ధర పలకడంతో ఈసారి సాగు విస్తీర్ణం పెరిగింది. పంట నాట్లు సమయంలో బాగానే ఉన్నప్పటికీ మధ్యలో తుపాను కారణంగా కొంతమేర పంట దెబ్బతింది. అయినాసరే గతంలో కంటే ఎక్కువగానే దిగుబడి వచ్చే అవకాశం ఉంది. గతంతో పోలిస్తే ఈ ఏడాది ఎరువులు, పురుగుమందుల ఖర్చులు పెరిగాయి. 2021- 2022లో సరాసరి ధర సుమారు రూ.190 పలికింది. ప్రస్తుతం ఖర్చుల బట్టి చూస్తే ఆ ధర సరిపోదని కనీసం సరాసరి ధర రూ.230 వరకు ఇవ్వాలని పొగాకు రైతులు కోరుతున్నారు. వర్జీనియా పొగాకు ఉమ్మడి జిల్లాలోని అయిదు వేలం కేంద్రాల పరిధిలోని బీఎల్ఎస్, ఎన్ఎల్ఎస్ పరిధిలో 14,288 బ్యారన్‌కు గాను సుమారు 56,300 ఎకరాల్లో పొగాకు సాగు చేస్తున్నారు. పొగాకు బోర్డు వారు అయిదు వేలం కేంద్రాల పరిధిలో సుమారు 48 మిలియన్ కిలోల పొగాకు విక్రయానికి అనుమతి ఇచ్చారు. ఈ ఏడాది అధిక విస్తీర్ణంలో వేయడంతో సుమారు 50 మి.కిలోల పొగాకు పండే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. జిల్లా పరిధిలో ఎన్ఎల్ఎస్ పొగాకు గోపాలపురం, దేవరపల్లి, తాళ్లపూడి,నల్లజర్ల మండలాల్లో, బీఎల్ఎస్ పొగాకు తొర్రేడు పరిసర ప్రాంతాల్లో పండిస్తున్నారు. జిల్లాలోని గోపాలపురం,దేవరపల్లితో పాటు తొర్రేడు వేలం నిర్వహణ సైతం దేవరపల్లిలోనే నిర్వహిస్తున్నారు. దానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పొగాకు బోర్డ్ రాజమహేంద్రవరం రీజియన్ మేనేజరు ప్రసాద్ తెలిపారు. పెరిగిన ఖర్చులు దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది సరా సరి ధర రూ.230 ఇవ్వాలి. ఎరువులు, పురుగు మందులు, కూలీ ఖర్చు పెరిగాయి. బోర్డ్ అధికారులు రైతులకు న్యాయం జరిగేలా చూడాలి. సరాసరి ధర రూ.230 ఇవ్వకపోతే నష్టాలు తప్పవు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది సాగు ఖర్చులు 40 శాతం పెరిగాయి. ఏటా ప్రారంభంలో లేదా చివర్లో అధిక ధర ఇచ్చేవారు. దీంతో చాలామంది రైతులు నష్టపోతున్నారు. మొదటి నుంచి ఒకే రకమైన ధర ఇవ్వాలని కోరుతున్నారు.

# గ్రామాల వారీగా లక్ష్య నిర్దేశనం



సారంగాపూర్:ఉపాధి హామీ పథకం పనుల అమలులో కేంద్ర ప్రభుత్వం సమూల మార్పులను చేపట్టడంతో కూలీల సంఖ్య తగ్గుతుంది. దీనిని నిలవరించేందుకు అధికారులు సిబ్బందికి గ్రామాల వారీగా లక్ష్యాన్ని నిర్దేశించారు. ప్రతి పంచాయతీలో కనీసం 40 మంది కూలీలు తగ్గకుండా పనులకు వెళ్లేలా చూడాలని ఉన్నాతాధికారులు సిబ్బందికి మౌఖికంగా ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా పనుల వద్దకు వెళ్లి చరవాణిలో కూలీల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని, ఆయా కూలీలకు అనుగుణంగా తగినన్ని పనులు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఇందుకు గ్రామాల్లో ప్రత్యేకంగా కూలీలు పనులకు వెళ్లేలా అవగాహన కల్పించాలని కోరారు. ఏటా లో అందించే అదనపు భత్యం గతేడాది నుంచి నిలిపివేశారు. గతేడాది నుంచి కేంద్ర ప్రభుత్వం ఎన్ఎంఎంఎస్(నేషనల్ మొబైల్ మానిటరింగ్) ద్వారా ఉపాధి పనుల నిర్వహణ కొనసాగిస్తున్నారు. దీని ద్వారా ఏటాలో అందించే అదనపు భత్యం సాఫ్ట్‌వేర్‌లో తొలగించడంతో భత్యం అందక కూలీలు నిరాశ చెందుతున్నారు. దీని ద్వారా జిల్లా వ్యాప్తంగా 1,66,000 కుటుంబాలకు జాబ్ కార్డులు ఉండగా 2,70,579 మంది కూలీలు ఉన్నారు. ఇందులో ఎస్సీలు 69,655, ఎస్టీలు 12,161, ఇతరులు 1,88,763 మంది కూలీలు ఉండగా, 1,56,206 మహిళ కూలీలు ఉన్నారు

# చిత్తశుద్ధి లేని బల్దియా?




హుస్నాబాద్:హుస్నాబాద్ బల్దియాలో ఆదాయాన్ని పెంచుకునే అవకాశాలు మెండుగా ఉన్నా పాలకవర్గం పట్టించుకోవటం లేదు. ప్రభుత్వ పరంగా వచ్చే వివిధ గ్రాంట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. పుర సాధారణ నిధి నుంచి పారిశుద్ధ్య ఉద్యోగుల వేతనాలు, వీధి దీపాలు, నీటి సరఫరా నిర్వహణ, విద్యుత్తు బిల్లులకు సరిపోవడం లేదు. ఒక్కోసారి వేతనాలు ఇవ్వడానికి సాధారణ నిధిలో సరైన నిల్వలు లేక ఇతర గ్రాంట్ల నుంచి మళ్లిస్తున్నారు. ఆస్తి పన్నులు, వ్యాపార లైసెన్సులు, ఇంటి నిర్మాణ అనుమతి రుసుములు, అంగడి వేలం తదితరాల ద్వారా ఏటా రూ.2.50 కోట్ల ఆదాయం వస్తోంది. పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తే రూ.3 కోట్లకుపైగా చేరుకునే అవకాశం ఉంది. కొందరు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నా ఆస్తి పన్ను విధింపు ప్రారంభం కాలేదు. వీటిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా పట్టణంలో దాదాపు 800 పైగా వ్యాపార దుకాణాలు ఉన్నాయి. వాటిలో యాభై శాతానికి పైగా వృత్తి వ్యాపార లైసెన్సులు లేవు. కేవలం బ్యాంకు రుణాలు, ఇతర వాణిజ్య పన్నుల ధ్రువీకరణ పత్రాలు పొందడానికి అవసరం ఉన్న వారే లైసెన్సులు తీసుకుంటున్నారు. గత రెండేళ్లుగా పురపాలిక పరిధిలో వివిధ రకాల షాపింగ్ మాల్స్, దుస్తుల దుకాణాలు, రెస్టారెంట్లు, బేకరీలు, ఆటోమొబైల్స్ ఏర్పాటు అయ్యాయి. వాస్తవానికి పురపాలిక నుంచి ట్రేడ్ లైసెన్సు పొందిన తర్వాతనే ప్రారంభించాలి. ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించడం లేదు. పట్టణంలో మాంసం, చికెన్ సెంటర్లు దాదాపు 80 ఉన్నాయి. ఇందులో 70 శాతం వాటికి అనుమతుల్లేవు. అధికారులు పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా మాంసం దుకాణాల నుంచి ప్రతిరోజు పశు వధశాల రుసుము వసూలు చేయాలి. పశువధశాల ఏర్పాటు చేయడంలో పాలకవర్గం నిర్లక్ష్యం వహిస్తోంది. పురపాలికకు ఆదాయంతోపాటు వినియోగదారులకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన మాంసం లభించే అవకాశం ఉంది. ఇటీవల ప్రతి శుక్రవారం జరిగే అంగడి వేలం రూ.కోటి వరకు రావాల్సి ఉండగా రూ.80 లక్షలకే పరిమితమైంది. వేలంలో పోటీ పెరిగితే మరో రూ.20 లక్షలకు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా పట్టణంలో హోర్డింగులు, డివైడర్లపై ఉండే స్తంభాలు ప్రచార బోర్డులపై అన్నిటికీ రుసుము వసూలు చేయాల్సి ఉంది. ఇష్టారాజ్యంగా ఏర్పాటవుతున్నాయి. ఇళ్ల స్థలాలకు సంబంధించి ఖాళీగా ఉన్నవాటిపై సెస్సు వసూలు చేసే అవకాశం ఉన్నా చేయడం లేదు. రెండేళ్ల క్రితం పలు చోట్ల ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరగగా తొలగించారు. సెల్ టవర్లకు సంబంధించి రుసుము వసూలు చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. దాదాపు 25 పైగా టవర్లు ఉన్నాయి. పలు ఆదాయ మార్గాలపై దృష్టి సారిస్తే పురపాలికకు మరో రూ.50 లక్షలకు పైగా ఆదాయం చేకూరనుంది. వివిధ రకాల లైసెన్సుల జారీ, రుసుము వసూళ్లపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఇటీవల ట్రేడ్ లైసెన్సుల జారీకి కొత్త విధానం వచ్చింది.

# పేదలకు భరోసా.. ఆసుపత్రులకు నిరాశ..!



ఖమ్మం :రోగులకు మెరుగైన వైద్యంతోపాటు ప్రభుత్వ సిబ్బందికి అదనంగా నగదు ప్రోత్సాహం అందించాలనేది ఉద్దేశం. దీంతో గతంలో మాదిరిగా కాస్త కష్టమైన చికిత్స కోసం ఇతర ప్రాంతాలకు తరలించకుండా వైద్యులు, సిబ్బంది స్థానికంగా నిర్వహిస్తూ బాధితులకు అవస్థలు, దూరభారం నుంచి ఉపశమనం కలిగిస్తున్నారు. ఈ లబ్ధిని సర్కారు ఆసుపత్రులు సద్వినియోగం చేసుకునే అవకాశం ఉన్నా ప్రభుత్వం నుంచి ఆరు నెలలుగా నిధులు విడు దల కావడం లేదు. దీంతో ప్రభుత్వ ఉద్దేశం నీరుగారి పోతోంది. ఉమ్మడి జిల్లాలోని 27 ప్రభుత్వ, కార్పొరేట్ ఆస్పత్రులకు గతేడాది జులై నుంచి డిసెంబర్ వరకు రూ.25.44కోట్లు చెల్లించాల్సి ఉంది. ఇందులో ఖమ్మం జిల్లాకు సంబంధించి రూ.21.27 కోట్లు, భద్రాద్రి జిల్లాకు రూ.4.17కోట్లున్నాయి. గతంలో ఆరోగ్యశ్రీ పథకంతో పరిమితంగా చికిత్స అందించే అవకాశముండేది. ప్రస్తుతం దీనికి అదనంగా ఆయుష్మాన్ భారత్ జత చేరడంతో వందల రకాల వ్యాధులకు లబ్ధి పొందే అవకాశ ముంది. 32 విభాగాలకు సంబంధించి 1,668 రకాల వ్యాధులకు చికిత్స పొందవచ్చు. సాధారణ జ్వరం నుంచి గుండె సంబంధిత శస్త్రచికిత్సలు ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ ద్వారా పొందవచ్చు. ఈ పథకం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ అమలు చేస్తుండటంతో ఓ వైపు బాధితులకు, మరో వైపు ఆసుపత్రి, సిబ్బందికి ప్రయోజనం చేకూరటంతో పాటు, మెరుగైన వైద్యం అందుతోంది. శస్త్రచికిత్సలు భారీగా పెరిగాయి. ఖమ్మం జిల్లాలో 17, భద్రాద్రి జిల్లాలో పది ఆస్పత్రుల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సదుపాయం ఉన్నా లేకపోయినా చికిత్స అందిస్తారు. ఈ పథకం అమలుతో ఆసుపత్రి వైద్యులు, ఇతర సిబ్బందికి లబ్ధి చేకూరుతోంది. ఆసుపత్రి నిర్వహణకు ఆదాయం సమకూరుతుంది. దీంతో ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో(వచ్చినా, రాక పోయినా) పాటు ఈ ట్రస్టు నుంచి వచ్చే డబ్బులు అదనంగా చేరతాయి. అభివృద్ధికి ఉపయోగపడతాయి. ఇటీవల ఆసుపత్రులకు అందించే నిధుల్లో కొంత జాప్యమైనా ఆరోగ్యశ్రీ ద్వారా వచ్చిన ఆదాయంతో కొంత ఉపశమనం కలిగేదని, కానీ ఆరు నెలలుగా నిధులు రాకపోవడంతో ఇబ్బందిగా ఉందని ఆసుపత్రుల పర్యవేక్షకులే తెలిపారు. బకాయిలు వస్తే ఆస్పత్రి అభివృద్ధి, నిర్వహణకు కేటాయిస్తాం. అవి రాకపోవడం వల్ల సిబ్బందికి వేతనాలు కూడా చెల్లించలేదు.

# కేంద్రం వంచన.. రాష్ట్రం భరోసా



కరీంనగర్ : ఉపాధి హామీ పథకానికి ఒకవైపు కేంద్రం నిధుల్లో ఏటా కోత విధిస్తూ వస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అధిక నిధులు కేటాయించి నిరుపేదలకు భరోసానిస్తున్నది. రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబాలకు ధైర్యం కల్పిస్తున్నది. గతేడాదితో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో 248 కోట్లు అదనంగా ప్రకటించడం అందుకు నిదర్శనంగా కనిపిస్తున్నది. దీంతో కూలీల్లో ఆనందం వ్యక్తమవుతున్నది. ఇక నిరంతరాయంగా పనులు కొనసాగనున్నాయనే ధీమా కనిపిస్తున్నది. ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు పెంచాలంటూ నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నా కేంద్రం మాత్రం తగ్గిస్తూ వస్తున్నది. పైగా, ప్రస్తుతం కొనసాగుతున్న పనులపైనా ఆంక్షలు విధిస్తూ, నిధుల విడుదలకు అనేక కొర్రీలు పెడుతున్నది. గతేడాది దేశవ్యాప్తంగా 86 వేల కోట్లు కేటాయిస్తే, రాష్ట్రానికి 2,498 కోట్లు ఇచ్చింది. ఈ సారి కేంద్ర బడ్జెట్‌లో భారీగా కోత పెట్టి కేవలం 60 వేల కోట్లకే పరిమితం చేసింది. ఈ లెక్కన రాష్ట్రానికి 1700 కోట్లు మాత్రమే వచ్చే అవకాశం ఉన్నది. దీనిని బట్టి చూస్తే గతేడాది కంటే సుమారు 800 కోట్లు కోత పడనున్నది. ఈక్రమంలో ఉపాధి పనులపై కూలీలు పెట్టుకున్న ఆశలు వదులుకుంటున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 1,648 కోట్లు కేటాయించింది. గతబడ్జెట్‌లో 1,400 కోట్లు కాగా, కంద్రం మాత్రం తగ్గిస్తూ వస్తున్నది. పైగా, ప్రస్తుతం కొనసాగుతున్న పనులపైనా ఆంక్షలు విధిస్తూ, నిధుల విడుదలకు అనేక కొర్రీలు పెడుతున్నది. గతేడాది దేశవ్యాప్తంగా 86 వేల కోట్లు కేటాయిస్తే, రాష్ట్రానికి 2,498 కోట్లు ఇచ్చింది.ఈసారి అదనపు కేటాయింపులు చేయడంతో అన్ని వర్గాలకు చెందిన కూలీల్లో సంతోషం వ్యక్తమవుతున్నది. ఉమ్మడి పాలనలో ఉపాధి కోసం వలసదారి పట్టిన కూలీలంతా స్వరాష్ట్రంలో తిరుగుదారి పట్టారు. గతంలో జిల్లా నుంచే అధిక కూలీల వలస ఉండేది. సీఎం కేసీఆర్ చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల మూలంగా పుష్కలంగా నీటి నిల్వలు పెరిగి, పల్లెల్లో సాగు విస్తీర్ణం ఊహించని స్థాయికి పెరిగింది. వ్యవసాయ సీజన్‌లో ఆ పనులకు వెళ్తూనే, ఖాళీ సమయంలో ఉపాధి హామీ పథకంలో కొనసాగుతున్న పనులకు వెళ్తూ, తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో ఇక ఉపాధి పథకం నిర్వీర్యం అవుతుందనే భావనలో ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించిన నిధులతో కరీంనగర్ జిల్లాలోని 2,31,560 మంది కూలీల్లో సంతోషం కనిపిస్తున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మహిళా కూలీలు పొగడ్తలతో ముంచెత్తుతుండగా, రాష్ట్రంలోనే కాదు దేశంలోనూ కేసీఆరే పరిపాలించాలంటూ ఆకాంక్షిస్తున్నారు. ఉపాధి హామీ పనులను నిరంతరాయంగా కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక నిధులు కేటాయించడంపై కార్మిక సంఘాల నాయకులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# దళిత బంధుతో ఆర్థిక అభ్యున్నతి




వీర్నపల్లి: ఒకప్పుడు వారంతా దినసరి కూలీలు. పొట్టకూటి కోసం రెక్కలు ముక్కలు చేసి కష్టపడే జీవితాలు వారివి.అయినప్పటికీ ఆ కుటుంబాలు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడేవి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకం వారి స్థితిగతులను మార్చేసింది. జీతగాళ్లుగా పని చేసే వారిని ఈ పథకం యజమానులను చేసింది. నెల కష్టపడ్డా దొరకని భత్యం పక్షం రోజులలోపు సంపాదిస్తున్నారు. వీర్నపల్లి మండలం రంగంపేటలో 17 మందికి దళిత బంధు యూనిట్లు మంజూరయ్యాయి. వీరు దుకాణాలు నిర్వహిస్తూ ఆర్థిక స్వావలంబన సాధిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. నా భార్య పద్మతో కలిసి కూలీ పనులకు వెళ్లేవాడిని. ఆరోగ్యం సహకరించకపోవడంతో పనులు మానేసి ఇంటి వద్దనే ఉన్నా. తీసుకున్న అప్పులు తీర్చాలని డబ్బులు ఇచ్చిన వాళ్లు అడిగేవారు. దీంతో ఉపాధి నిమిత్తం కొడుకును విదేశాలకు పంపించాను. చిన్న డబ్బాలో దుకాణాన్ని పెట్టుకుని నడిపించేవాడిని. దళిత బంధు కింద ఆర్థికసాయం రావడంతో మా ఊరిలోనే షటర్ అద్దెకు తీసుకుని కిరాణ దుకాణాన్ని పెట్టుకున్నా. ప్రస్తుతం ఆర్థికంగా నిలదొక్కుకున్నాం. దుకాణాన్ని నడుపుతూ నా బిడ్డ పెళ్లి చేస్తానన్న నమ్మకం కలిగింది. కుటుంబ పోషణకు సిరిసిల్లలోని ఓ హోటల్‌లో 36 ఏళ్ల పాటు జీతం కోసం పని చేశాను. నా భార్య రాధ ఊరిలో కూలీ పనులకు వెళ్లేది. ఇద్దరం పని చేసినా మా కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు ఉండేవి. ఒక్కోసారి పిల్లలను బడి మాన్పించి పనికి తీసుకెళదామన్న ఆలోచన వచ్చేది. కరోనా కారణంగా హోటళ్ల మూసివేయడంతో తినడానికి డబ్బులుండేవి కావు. మా ఊరు రంగంపేటలో చిన్న టిఫిన్ సెంటర్ ప్రారంభించాను. తరవాత దళిత బం ధు కింద ఎంపిక కావడంతో జాగాను అద్దెకు తీసుకుని రేకులతో షెడ్డు వేసుకున్నా. మంత్రి కేటీఆర్ స్వయంగా మా హోటల్‌కు వచ్చి తినుబండారాలు రుచి చూసి మెచ్చుకున్నారు. మరో ఇద్దరికి ఉపాధి ఇవ్వాలని చూస్తున్నా. అన్నీ పోను నెలకు రూ. 40 వేల వరకు సంపాదిస్తున్నా. మాది రంగంపేట. మా ఆయన స్వామితో కలిసి రోజూ కూలీ పనులకు వెళ్లేదాన్ని. ఎండలో పొద్దాంత కష్టపడ్డా ఇంటి అవసరాలకు అప్పులు చేయాల్సి వచ్చేది. మా కుమారుడిని గల్ఫ్‌కు పంపిద్దామని అనుకుంటుండగా దళిత బంధు పథకానికి ఎంపిక కావడం,వీర్నపల్లి మండల కేంద్రంలో నిత్యావసర సరకులు విక్రయించే హోల్ సేల్ దుకాణాన్ని పెట్టుకున్నాం. మా ఆయన పొలం పనులు చూస్తుంటే, నేను, నా కొడుకు షాపులో ఉంటున్నాం. దళిత బంధు పథకంతో ఇప్పుడు మా కుటుంబం స్థిరపడింది.

# పనులు చేస్తున్నా పస్తులేనా..?



ఖమ్మం:గ్రామ పంచాయతీల్లో పనిచేసే మల్టీపర్పస్ వర్కర్ల పరిస్థితి దయనీయంగా మారింది. వీరికి నెలల తరబడి వేతనాలందడం లేదు. సాధారణ నిధుల నుంచి జీతాలు చెల్లించాలనుకుంటే 3, 4 నెలల సమయం పడుతుండగా.. పీఎఫ్ఎంఎస్, ఎస్ఎఫ్‌సీల్లో డబ్బులున్నా సకాలంలో వేతనాలు అందకపోవడంతో మల్టీపర్పస్ కార్మికుల కుటుంబాలు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. ఖమ్మం జిల్లాలోని 589 పంచాయతీల్లో 2,300 మంది, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 479 పంచాయతీల్లో 1,600 మంది మల్టీపర్పస్ కార్మికులు పనిచేస్తున్నారు. జనాభా 500 మంది ఉన్న గ్రామాలకు ఒక్కరు, 1,000 లోపు ఉన్న గ్రామాల్లో ముగ్గురు, ఆపైన జనాభా కలిగిన గ్రామాల్లో నలుగురు, ఐదుగురు చొప్పున కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారు. ఒక్కొక్కరికి నెలకు రూ.8,500 వేతనమందాలి. గతంలో పంచాయతీలకు ప్రభుత్వం ప్రతినెలా జమచేస్తున్న నిధుల్లోంచి ముందుగా మల్టీపర్పస్ కార్మికులకు వేతనాలు చెల్లించేవారు. కొన్ని పంచాయతీల్లో మూడు నెలలుగా, ఇంకొన్నిచోట్ల ఐదు నెలలుగా కార్మికులకు వేతనాలందడం లేదు. కార్యదర్శులు చెక్కులు ఇస్తున్నా చెల్లుబాటు కాకపోవడం వల్ల కార్మికుల బ్యాంకు ఖాతాల్లో వేతనాలు జమకావడం లేదు. రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు పంచాయతీల ఖాతాల్లో మూలుగుతున్నా వాటిపై ఫ్రీజింగ్ కొనసాగుతుండటం వల్ల ఈ దుస్థితి దాపురిస్తోంది. సాధారణ నిధిని కోశాగారాల్లో జమచేస్తున్నా డ్రా చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. పంచాయతీల్లో మల్టీపర్పస్ కార్మికులు ట్రాక్టర్లపై ఇంటింటికీ తిరుగుతూ చెత్త సేకరిస్తారు. తడి, పొడి చెత్త వేరుచేసి డంపింగ్ యార్డులకు తరలిస్తారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, నీటి ట్యాంకులు, మురుగుకాల్వలు శుభ్రం చేస్తారు. గ్రామాల్లో తాగునీటి సరఫరా బాధ్యతలు చూస్తారు. బ్లీచింగ్ చల్లడం, ఫాగింగ్, పంచాయతీ పరిసరాలను శుభ్రం చేయడం వంటి పనులతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏదో ఒక పనిలో నిమగ్నమవుతున్నారు. ఇంత చేసినా సకాలంలో వేతనాలు అందకపోవడంతో కుటుంబాల పోషణ క్లిష్టంగా మారిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులపాలై ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెబుతున్నారు. 28 ఏళ్లుగా పంచాయతీలో కార్మికుడిగా పనిచేస్తున్నాను. జీతాలందక మూడు నెలలవుతోంది. కుటుంబ పోషణ ఇబ్బందిగా మారింది. నెలవారీగా వేతనం చెల్లిస్తేనే పూట గడుస్తుంది. ప్రభుత్వం స్పందించి సకాలంలో వేతనాలందేలా చూడాలి. మూడు నెలలుగా జీతాలు రావడం లేదు. నెలకు మాకొచ్చేది రూ.8,500 మాత్రమే. ఆ వేతనంతో కుటుంబం గడవటం గగనమైంది. ఆ డబ్బులూ నెలవారీగా రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. నిత్యావసర సరకులు కొనుగోలు చేయడం కష్టంగా మారింది.

# నెలాఖరు లక్ష్యంగా పెరుగుతున్న జోరు



కరీంనగర్:కరీంనగర్ నుంచి సదాశివపల్లికి వెళ్లే తీగల వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు పనుల్లో వేగాన్ని పెంచుతున్నారు. రూ.224 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇక్కడి పురోగతిని ర.భ.శాఖ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. మూడేళ్లుగా కొనసాగుతున్న ఈ వంతెనను ఈ నెలఖరులోగా పూర్తిచేసేందుకు ప్రయత్నిస్తున్నారు. నిధుల లేమితోపాటు ఇతరత్రా ఇబ్బందులు వెంటాడినా.. నిర్మాణాన్ని తుది దశకు తీసుకొచ్చారు. వచ్చే నెల 14న మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా వంతెనను ప్రారంభించేలా కసరత్తు చేస్తున్నారు. మరో 9 రోజుల్లో ఈ ఆర్థిక సంవత్సరం ముగియనుండటంతో జిల్లా వ్యాప్తంగా ఈ వారంలో వివిధ శాఖల పర్యవేక్షణలో సాగుతున్న ప్రగతి పనుల్లో జోరు పెరగనుంది. గడిచిన మూడు, నాలుగు నెలల నుంచి 31 తుది గడువుగా నిర్ణయిస్తూ వేగాన్ని పెంచుతూ వస్తున్నారు. జిల్లా పాలనాధికారి ఆయా విభాగాల ఉన్నతాధికారుల సమావేశంలో స్పష్టమైన ఆదేశాలిచ్చారు. 2022-23 వార్షిక సంవత్సరం ముగుస్తున్నందున పెండింగ్‌లో ఉన్న వాటిని పూర్తిచేయాలనే హుకుం జారీ చేశారు. దీంతో ఇంజినీరింగ్ అధికారులు ఉన్నపళంగా కొసరు పనులను పూర్తిచేసే పనిలో బిజీ అయ్యారు. ముఖ్యంగా ర.భ.శాఖతోపాటు పంచాయతీరాజ్ అధికారులు ఈ విషయంలో దూకుడును చూపుతున్నారు. ర.భ.శాఖ జిల్లాలో కీలకమైన రహదారులతోపాటు కరీంనగర్ పట్టణంలో ముఖ్యమైన భవనాలను నిర్మించే బాధ్యతను భుజానకెత్తుకుంది. వీటితోపాటు రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణం చేపడుతోంది. జిల్లా కేంద్రంలో రూ.51 కోట్లతో నూతన కలెక్టరేట్ నిర్మాణం తీరుని ఈ శాఖ పర్యవేక్షిస్తోంది. కొత్త కలెక్టరేట్ నిర్మాణం దాదాపుగా 50 శాతం పూర్తయ్యింది. కరీంనగర్‌లో రూ.కోటితో నిర్మిస్తున్న శాసన సభ్యుడి నివాస కార్యాలయం దీంతో ఇంజినీరింగ్ అధికారులు ఉన్నపళంగా కొసరు పనులను పూర్తిచేసే పనిలో బిజీ అయ్యారు. ముఖ్యంగా ర.భ.శాఖతోపాటు పంచాయతీరాజ్ అధికారులు ఈ విషయంలో దూకుడును చూపుతున్నారు. ర.భ.శాఖ జిల్లాలో కీలకమైన రహదారులతోపాటు పనులు దాదాపుగా ఈ నెలాఖరుతో పూర్తవుతాయి. షాదీఖానా, అంబేడ్కర్ భవనాలు మాత్రం నిర్మాణ దశలోనే సా..గుతున్నాయి. జిల్లాలోని దారులపై 7 చోట్ల నిర్మిస్తున్న పెద్ద వంతెనలు దాదాపుగా పూర్తికావొచ్చాయి. కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో ఈ నెలాఖరులోగా 59 ముఖ్యమైన రోడ్లను తారుతో ఏర్పాటు చేయాలని భావించారు. ఇందులో 26 టెండర్ల దశలో ఉండగా.. 33 ప్రగతి దశలో ఉన్నాయి. కొన్నింటినైనా చివరి వరకు పూర్తిచేయాలనే జోరుని చేతల్లో చూపిస్తున్నారు. పంచాయత్‌రాజ్ శాఖ పర్యవేక్షణలోనే జిల్లాలో ఎక్కువగా పనులు జరుగుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో 12,258 పనులకు సంబంధించి రూ.988.57 కోట్లతో వివిధ రకాల అభివృద్ధి ఫలాలను పల్లెల్లో, పట్టణాల్లో అందించాలని భావించారు. ఇప్పటి వరకు రూ.382.31 కోట్ల వ్యయంతో 6,605 పనులు పూర్తయ్యాయి. మరో 1,200 పనులు ప్రగతి దశలో ఉన్నాయి.

## పోషకాహారం.. చిన్నారులకు ఆరోగ్యం

ఆదిలాబాద్: చిన్నారుల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నాయి. వారిలో ఎదుగుదల లోపాలు లేకుండా పలు పథకాలను అందిస్తు న్నాయి. పోషణ లోపాలు లేకుండా కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తోంది. చిన్నారుల సంక్షేమానికి రూ.కోట్ల నిధులు ఖర్చుచేస్తున్నా క్షేత్రస్థాయిలో లోపాలు బయటపడుతున్నాయి. ఈ నేపథ్యంలో పోషకాహారంపై ప్రజలకు అవగాహన కల్పించాలని పోషణ్ అభియాన్ పేరిట ప్రభుత్వం పోషణ సంబరాలకు శ్రీకారం చుట్టింది. ఈ నెల 20 నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించింది. ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, పాఠశాలల భాగస్వామ్యంతో చైతన్యం తీసుకొచ్చేలా 15 రోజుల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వైద్యులు సైతం వీటిని తీసుకోవాలని సూచిస్తున్నారు. వీటి ప్రయోజనాలు, వినియోగంపై మరింత చైతన్యం తీసుకొచ్చేలా పోషణ పక్షోత్సవాల్లో సదరు అంశానికి ప్రాధాన్యమిచ్చారు.

# ఏటా తగ్గుతున్న పీఎం కిసాన్ లబ్ధిదారుల సంఖ్య

ఆదిలాబాద్ :పట్టా పాసుపుస్తకం పొందిన రైతుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో చేర్చకపోవడం, నిబంధనల మేరకు కొంత మంది రైతుల పేర్లను తొలగించడంతో పీఎం కిసాన్ యోజన కింద సాయం పొందే రైతుల సంఖ్య తగ్గిపోతోంది. రైతుబంధు పథకం మాదిరిగానే.. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి సాయంగా ఏటా ఎకరానికి రూ.2 వేల చొప్పున మూడు విడతల్లో రూ.6 వేలు పెట్టుబడి సాయంగా రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. జిల్లాలో చాలా మంది రైతులకు పీఎం కిసాన్ యోజన కింద రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావడం లేదు. ఎందుకు రావడం లేదనేవివరాలను మండల, జిల్లా స్థాయిలో చెప్పేవారే లేరు. ఇలా చాలా మంది రైతులు డబ్బులు జవకాక ఆందోళన చెందుతున్నారు. కేంద్ర ప్రభుత్వం 2018 ఫిబ్రవరి 1న పీఎం కిసాన్ యోజన పథకాన్ని ప్రవేశపె ట్టింది. ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 13 దఫాలుగా రైతులకు సాయం అందింది. రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా పట్టా పాసు పుస్తకం ఉన్న ప్రతి రైతుకు కాకుండా కొన్ని నిబంధనల మేరకు పీఎం కిసాన్ నిధులు జమ అవుతున్నాయి. గతేడాది కొత్తగా పథకం కింద నగదు పొందాలంటే ప్రతి రైతు ఈకేవైసీని చేసుకోవాలని సూచించింది. ఇందుకు మూడు నెలలు గడువు ఇచ్చింది. అవగాహన లేని రైతులు కొంత మంది ఇప్పటి వరకు ఈకేవైసీని సమర్పించలేదు. 90 శాతం పూర్తి చేసుకున్నా.. కొంత మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ కాకపోవడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతుల ఖాతాల్లో కాకుండా కుటుంబీకుల ఖాతాల్లో జమ కాగా,మరి కొంతమందికి జమ చేసినట్లుగా సంక్షిప్త సందేశం వచ్చినా బ్యాంకుఖాతాల్లో నిధులు జమ కాలేదు. ఈ విషయమై ఎవరిని సంప్రదించా లో తెలియని పరిస్థితి ఉంది. కొత్తగా పట్టాపాసు పుస్తకాలను తీసుకున్న రైతులు 10 వేల మందికి పైగా ఉన్నారని అధికారులు అంటున్నారు. ప్రజాప్రతినిధులు ఈ




విషయంపై దృష్టి సారించి, సమస్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళితే మేలు జరుగుతుందనే అభిప్రాయాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు. ఈకేవైసీ చేసుకోవడంతో నిబంధనల ప్రకారంగా అనర్హుల సంఖ్య మాత్రమే తగ్గిందని అధికారులు అంటున్నారు.

## అప్రమత్తంగా ఉండండి.. చైనా సైన్యం ఏ క్షణమైనా చొరబడొచ్చు..



ఈ ఏడాది చైనా సైన్యం ఏ క్షణమైనా తమ భూభాగంలోకి చొరబడే ప్రమాదం ఉందని తైవాన్ రక్షణ మంత్రి చూ-కూ-చెంగ్ ప్రకటించారు. ఇరు దేశాల మధ్య తైవాన్ జలసంధి సమీపంలో ఘర్షణ వాతావరణంతో ఈ పరిస్థితి నెలకొంది. తైవాన్ చుట్టుపక్కల ఇటీవల కాలంలో చైనా సైన్యం కదలికలు బాగా పెరిగిపోయాయి. దీంతోపాటు దాదాపు రోజువారీగా చైనా విమానాలు తైవాన్ సమీపంలోకి రావడం మొదలుపెట్టాయి. ఈ నేపథ్యంలో తైవాన్ పార్లమెంట్‌లో ఆ దేశ రక్షణ మంత్రి చెంగ్ మాట్లాడుతూ తైవాన్ సమీపంలోని జలాలు, గగనతలంలోకి రావడానికి పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ కారణాలు వెతుక్కుంటోందన్నారు. ఇటీవల కాలంలో తైవాన్-అమెరికా మధ్య సైనిక సహకారం పెరగడానికి ఇది కూడా కారణమని తెలియజేశారు. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ హఠాత్తుగా తైవాన్ భూభాగం సమీపానికి చేరవచ్చన్నారు. చైనా ఈ మేరకు సన్నాహాలు చేస్తుండటంతో ఇటువంటి వ్యాఖ్యలు చేసినట్లు చెంగ్ పేర్కొన్నారు. వారు అవకాశం కోసం చూస్తుంటే కనుక నిజంగానే బలప్రయోగం చేస్తారన్నారు. చైనా తమ భూభాగంలోకి చొరబడితే కచ్చితంగా ఎదురుదాడి చేస్తామని ఇప్పటికే తైవాన్ ప్రకటించింది. మరోవైపు చైనా ప్రీమియర్ లీక్వికియాంగ్ ఆదివారం మాట్లాడుతూ తైవాన్‌తో సంబంధాలను తాము ప్రమోట్ చేస్తామని.. శాంతియుత విలీనాన్ని ముందుకు తీసుకెళతామని పేర్కొన్నారు. అదే సమయంలో తైవాన్ స్వాతంత్ర్యాన్ని వ్యతిరేకిస్తామన్నారు. ఈ నేప థ్యంలోనే తైవాన్ రక్షణ మంత్రి ప్రకటన వెలువడటం గమనార్హం.

# 'ది గ్రేట్ వాల్ ఆఫ్ ఇండియా'.. పొడవు ఎంతో తెలుసా!



ప్రపంచంలోని ఓ వింతగా.. అతి ఎత్తయిన, పొడవైన గోడ 'ది గ్రేట్ వాల్ ఆఫ్ చైనా' పేరుగాంచింది. అలాంటి గ్రేట్ వాల్ మన దేశంలోనూ ఒకటి ఉందంటే మీరు నమ్ముతారా! అదే పర్యాటకులు 'ది గ్రేట్ వాల్ ఆఫ్ ఇండియా'గా పిలుస్తున్న కుంభాల్‌గడ్ కోట గోడ. కుంభాల్‌గడ్ కోట గోడ రాజస్థాన్ రాష్ట్రం రాజ్‌సమంద్ జిల్లాలో ఉంది. ఆరావళి పర్వతాలకు పశ్చిమశ్రేణిలో.. దాదాపు 36 కిలోమీటర్ల చుట్టుకొలతతో ఉంది. పదమూడు ఎత్తయిన పర్వతాలు కోట చుట్టూ ఉన్నాయి. ఉదయ్‌పూర్ కు ఈ ప్రాంతం 80 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. దీనిని మేవాడ్ రాజు రాణా కుంభ నిర్మించాడు. ఈ కోటలోనే మహారాణా ప్రతాప్ జన్మించారట. ఘన చరిత్ర ఉన్న ఈ కోట ఆనవాళ్లు 3వ శతాబ్దం నుంచే ఉన్నట్లు చరిత్రకారులు చెబుతున్నారు. మౌర్య వంశ పాలకుడు అశోకుడి మనవడు సంప్రతి అక్కడ కోటను నిర్మించారట. కోట చుట్టూ ఉన్న గ్రామాన్ని 'మచ్చింద్' అని, కోటను మచ్చీంద్రపుర్ అని పిలిచేవారట. చరిత్రలో సంప్రతి చాలా ధైర్యవంతుడైన రాజుగా కీర్తి పొందాడు. శాంతికాముకుడైన ఆయన మధ్యప్రాచ్యంలో సైతం మందిరాలు నిర్మించాడని చరిత్రకారులు చెబుతున్నారు. ఆ తరువాత ఈ ప్రాంతంలో ఏమి జరిగిందో తెలుసుకునేందుకు స్పష్టమైన ఆధారాలు లేవు. 14వ శతాబ్దం ప్రారంభం నాటికి అల్లావుద్దీన్ ఖిల్జీ విస్తృతంగా ప్రాచుర్యం పొందాడు. భారత ఉపఖండంలో పలు రాజ్యాలను జయిస్తూ వెళ్లాడు. దక్షిణాదిలో కూడా ఖిల్జీ జయించిన రాజ్యాలున్నాయి. రాజ స్థాన్‌లోని పలు భూభాగాలను తన గుప్పిట్లోకి తెచ్చుకున్న ఖిల్జీ మేవాడ్ ఆక్రమణ కోసం తీవ్రంగా యత్నించాడు. అలాంటి ఇబ్బందులు ఇక రాకూడదని భావించిన సిసోదియా రాజవంశానికి చెందిన రాణా కుం భ్ 15వ శతాబ్దంలో మేవాడ్, మార్వార్‌ను వేరు చేసేలా ఒక పెద్ద గోడను నిర్మించాలని సంకల్పించాడు. ఆ పని వేగంగా పూర్తి కావాలని తన పరివారాన్ని ఆదేశించడంతో ఒకటిన్నర దశాబ్ద కాలంలోనే కోట గోడ నిర్మాణం పూర్తయింది. మేవార్ రాజులు తమ పరిపాలనా కాలంలో పలు కోటలు నిర్మించారు. అవి ఉత్తరాన ఆరావళి పర్వతాలు మొదలుకొని దక్షిణాన రాజస్థాన్ వరకు ఉన్నాయి. రాణా కుంభ్ దాదాపు 32 కోటలు నిర్మించగా.. అందులో కుంభాల్‌గడ్ అతిపెద్దది. వాస్తవానికి రాణా కుంభ్ కేలివాడలో కోటను నిర్మించాలని అనుకు న్నాడు. అది ప్రస్తుతం కోట ఉన్న ప్రదేశానికి 7 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఎప్పుడు నిర్మాణం మొదలు పెట్టినా అది కూలిపోతూ ఉండేది. దాంతో ఆయన పరిష్కార మార్గం చూపాలని ఒక సాధువును కోరాడు. ఎవరినైనా బలి ఇస్తే నిర్మాణం సాఫీగా సాగుతుందని సాధువు చెప్పాడు. ఇది తెలిసి తమను తాము బలి ఇచ్చుకోవడానికి ఎవరూ ముందుకు రాలేదు. దాంతో సాధువే తాను బలయ్యేందుకు సిద్ధం అ న్నాడు. అయిష్టంగానే సాధువు నిర్ణయాన్ని రాణా కుంభ్ అంగీకరించాడు. సాధువు చెప్పిన ప్రకారం ఆయన ఆగిన తొలిచోట ప్రధాన ద్వారం, రెండోసారి ఆగిన చోట దేవాలయం, సాధువు పూర్తిగా పడిపోయిన చోట కోట గోడ ఆఖరి పాయింట్‌ను నిర్మించారు. మెలికలు తిరుగుతూ కన్పించే కుంభాల్ కోట గోడ మేఘాలను తాకుతున్నట్లుగా ఉంటుంది. ఈ గోడ సముద్ర మట్టానికి 3600 అడుగుల ఎత్తులో ఉంటుంది. రాణా కుంభ్ ఆస్థానంలో పని చేస్తున్న రచయిత, సిద్ధాంత కర్త కోట నిర్మాణానికి కావాల్సిన ప్రణాళికను రూపొందించాడు. అది కూడా వాస్తు శాస్త్రం ప్రకారమే.. 15 అడుగుల వెడల్పు గోడలపై ఒకేసారి 8 గుర్రాలు నడిచేలా కట్టడం ఉంది. కోటలో నిర్మించిన ఒక్కో ద్వారానికి ఒక్కో పేరు పెట్టారు. హాతి పోల్, హనుమాన్ పోల్, రామ్ పోల్ అని వాటిని వర్గీకరించారు. శత్రువులు తేలికగా చొరబ డకుండా మూల మలుపులు, కష్టతరమైన మెట్లు ఉన్నాయి. అల్లంత దూరం నుంచే పసిగట్టే వ్యవస్థను కోట చుట్టూ ఏర్పాటు చేశారు. థార్ ఎడారి, ఆరావళి పర్వతాల నుంచి శత్రువులు వస్తున్నప్పుడే వారిని చూసే వీలు కోటలోని వారికి ఉంది. రెండు అంతస్తుల కోటలో ఎక్కడ చూసినా పచ్చదనం ఉంటుంది. రాజు, రాణి ఛాంబర్లు, వాచ్‌టవర్, వర్షపు నీరు నిల్వ చేసే రిజర్వాయర్,



ఫిరంగుల గది ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. కోటలోని ఒక్కో గదికి ఒక్కో పేరు పెట్టారు. బాదల్ మహల్, కుంభ మహల్ ఇలా.. వాటిని పిలుస్తారు. గోడలపై జీవం ఉట్టిపడే రీతిలో అద్భుతమైన బొమ్మలు చెక్కారు. కోర్టుయార్డు నుంచి రాయల్ ఛాంబర్‌లోకి అడుగుపెట్టేలా మార్గం ఉంది. వేలాది మందికి వండి పెట్టేలా వంటగది.. అందులో మాంసాహార, శాకాహార వంటకాలను వేర్వేరుగా తయారు చేసే ఏర్పాట్లున్నాయి. ఇక రాత్రిపూట వెలుతురు కోసం 100, 50 కేజీల దూది పట్టే కాగడాలను వినియోగించేవారు. ఆ వెలుతురు దాదాపు కిలోమీటరు పైగా దూరం కనిపించేదట. రాణా కుంభ్ కోటను దక్కించుకోవడానికి పలు రాజ్యాల రాజులు తీవ్రంగా ప్రయత్నించి విఫలమయ్యారు. ఆ కోట ఏంటిదానికి అంతటి గోడ ఏంటి? అని శత్రు రాజ్యాలు జుట్టు పీక్కునేవి. మేవాడ్ పాలకుల చేతిలో ఉన్న ఆ కోటను దక్కించు కునేందుకు అక్బర్, మార్వార్ పాలకుడు రాజా ఉదయ్‌సింగ్, అమేర్ పాలకుడు రాజా మాన్ సింగ్, గుజరాత్ మీర్జాలు ఏకమయ్యారు. వారంతా కలిసి కోటకు వెళ్లే నీటిని విషపూరితం చేయడంతో విధిలేని పరిస్థితిలో మేవాడ్ రాజులు లొంగిపోయారు. అక్బర్ జనరల్ షాబాజ్ ఖాన్ 15వ శతాబ్దం చివరిలో కోటను స్వాధీనం చేసుకున్నాడు. 1818లో ఈ కోటను మరాఠా రాజులు ఆక్రమించారు. మన దేశంలోని చాలా కోటలు పర్వతాలపై లేదా అడవుల్లో ఉంటాయి. కుంభాల్‌గడ్ కోటకు ఈ రెండు అనుకూలతలు ఉన్నాయి. అందుకే 2013లో యునెస్కో 'హిల్ ఫోర్ట్స్ ఆఫ్ రాజస్థాన్' పేరిట పలు కోటలతో కలిపి దీనికి వారసత్వ గుర్తింపు ఇచ్చింది.

# 7.2 శాతం పెరిగిన చైనా రక్షణ బడ్జెట్

బీజింగ్ : 2023లో చైనా వార్షిక రక్షణ బడ్జెట్ 7.2 శాతం పెరిగింది. దీంతో చైనా వార్షిక రక్షణ బడ్జెట్ వరసగా ఎనిమిదో ఏడాది కూడా సింగిల్ డిజిట్ పెరుగుదలే నమోదు చేసింది. ముసాయిదా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. దీని ప్రకారం ఏడాది చైనా రక్షణ బడ్జెట్ 1.5537 ట్రిలియన్ యాన్‌లు (సుమారు 224.79 బిలియన్ల అమెరికా డాలర్లు). ఈ ముసాయిదా బడ్జెట్‌ను ప్రస్తుతం జరుగుతున్న చైనా జాతీయ లెజిస్లేటర్ సమావేశాల్లో ఆదివారం ప్రవేశపెట్టారు. గత ఏడాది బడ్జెట్ పెరుగుదల 7.1 శాతంగా ఉంది. ఏది ఏమైనా...అమెరికా రక్షణ బడ్జెట్‌తో పోలిస్తే చైనా రక్షణ బడ్జెట్ నాలుగింట ఒక వంతు మాత్రమే. ఈ ఏడాది అమెరికా రక్షణ బడ్జెట్ దాదాపు 858 బిలియన్ల అమెరికా డాలర్లు అనే విషయం తెలిసిందే. తలసరి ఆదాయం పరంగా చూస్తే అమెరికా చేస్తున్న రక్షణ వ్యయంలో పదహారవ వంతు మాత్రమే చైనా రక్షణ వ్యయం ఉంటుంది. చైనా రక్షణ బడ్జెట్ పెంపు 'సముచితమైనది, సహేతుకమైనది' అని 14వ నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ మొదటి సెషన్ ప్రతినిధి వాంగ్ చావో తెలిపారు. సంక్లిష్టమైన భద్రతా సవాళ్లను ఎదుర్కొవడానికి, చైనా తన ప్రధాన బాధ్యతలను నెరవేర్చడానికి ఈ పెంపు అవసరమని అన్నారు. రక్షణవ్యయాన్ని ఎంత పెంచినా.. సాయుధ బలగాలను ఎంత ఆధునీకరించినా.. చైనా ఎప్పుడూ ఆధిపత్యాన్ని, విస్తరణను, తన ప్రభావాన్ని పెంచడాన్ని కోరుకోదని చెప్పారు. సుమారు 800 విదేశీ



సైనిక స్థావరాలు, 159 దేశాల్లో 1,73,000 సైనికులను మోహరించిన అమెరికాకు విరుద్ధమైన విధానాన్ని చైనా అనుసరిస్తుందని చెప్పారు. చైనా రక్షణ వ్యయం బహిరంగంగా, పారదర్శకంగా ఉంటుందని చెప్పారు. ఐక్యరాజ్య సమితికి ప్రతీ ఏడాది చైనా తన సైనిక ఖర్చులపై నివేదికలను సమర్పిస్తోందని తెపారు. 'చైనా భవిష్యత్ మొత్తం ప్రపంచంతో ముడిపడి ఉంది. చైనా సైనిక ఆధునీకరణ ఏ దేశానికి ముప్పు కలిగించదు. ప్రాంతీయ స్థిరత్వం, ప్రపంచ శాంతిని రక్షించడానికి సానుకూల శక్తిగా మాత్రమే చైనా ఉంటుంది' అని వాంగ్ చెప్పారు.

# నట్టేట ముంచేలా.. నెట్టింట మోసాలు



ఖమ్మం :సత్తుపల్లికి చెందిన ఓ న్యాయవాది క్రెడిట్ కార్డుకు దరఖాస్తు చేశారు. ఆ బ్యాంకు నుంచే ఫోన్ చేసినట్లు సైబర్ నేరగాళ్లు నమ్మబలికి అతడి వివరాలు సేకరించారు. వెంటనే న్యాయవాది బ్యాంకు ఖాతా నుంచి రూ.75వేలు కాజేశారు. బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఆగమేఘాలపై స్పందించిన పోలీసులు సదరు బ్యాంకు సిబ్బందితో మాట్లాడి నేరగాళ్లు ఆ డబ్బులు డ్రా చేసుకోకుండా నివారించగలిగారు. లింకులను క్లిక్ చేసి సినిమాలకు రేటింగ్ ఇస్తే రూ.వేలు చెల్లిస్తామంటూ పెనుబల్లి మండలం వీఎం బంజరలో ఓ ప్రభుత్వ ఉద్యోగి సెల్‌ఫోన్‌కు సందేశాలు వచ్చాయి. నిజమని నమ్మిన ఉద్యోగి లింకులను ఓపెన్ చేశారు. అతడి బ్యాంకు ఖాతా నుంచి విడతల వారీగా రూ.50లక్షల వరకు సైబర్ నేరగాళ్లు కాజేశారు. ఇది తెలిసి లబోదిబోమంటూ బాధితుడు పోలీసులను ఆశ్రయించారు. ప్రతి పది మందిలో ఎనిమిది మంది తమ సెల్‌ఫోన్లలో అంతర్జాలాన్ని వినియోగిస్తున్నారు. కావాల్సిన వస్తువులు కొనటం, నచ్చిన సినిమాలు చూడటం, ఇతర పనులు చక్కబెట్టుకునే క్రమంలో సైబర్ నేరగాళ్లకు చిక్కుతున్నారు. తేరుకునేలోపే బ్యాంకు ఖాతాల్లో సొమ్ము మాయమవుతుండటంతో నిశ్చేష్టులవుతున్నారు. ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి తప్పుడు చిరునామాలు, బ్యాంకు ఖాతాలతో సైబర్ నేరగాళ్లు విసిరే వలకు అమాయకులు చిక్కుకుని ఆర్థికంగా నష్టపోతున్నారు. నేరస్థులను పట్టుకునే ఆధారాలు సులువుగా దొరకవు. ఒకవేళ వారి ఆచూకీ లభ్యమైనా సొత్తును స్వాధీనపరచుకోవటం పోలీసులకూ అసాధ్యం. సైబర్ నేరాల నివారణకు అప్రమత్తతే కీలకమని పోలీసులు చెబుతున్నారు. సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 నంబర్‌కు లేదా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేస్తే కాసింతైనా ఉపశమనం దొరకవచ్చునని అభిప్రాయపడుతున్నారు. ఈ ఏడాది జనవరిలోనే ఉభయ జిల్లాల నుంచి రూ.75లక్షల వరకు సైబర్ నేరస్థులు కొల్లగొట్టారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఎన్‌సీఆర్‌బీ లెక్కల ప్రకారం సైబర్ నేరాలు జరిగే రాష్ట్రాల్లో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచింది. వీటిపై దృష్టి సారించిన రాష్ట్ర పోలీసు శాఖ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటుకు కసరత్తు చేస్తోంది. ఇతర రాష్ట్రాలు, కేంద్ర దర్యాప్తు సంస్థల సమన్వయంతో పనిచేసేలా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. బాధితుల్లో సుమారు 70 శాతం మంది ఉన్నత విద్యావంతులేనని గణాంకాలు వెల్లడిస్తుండటం కొసమెరుపు.

## 'హిందూ వృద్ధి రేటు' ప్రమాదకర
# పరిస్థితికి దగ్గరగా ఉంది : రఘురామ్ రాజన్



న్యూఢిల్లీ : భారత 'హిందూ వృద్ధి రేటు' ప్రమాదకర పరిస్థితికి దగ్గరగా ఉందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ రంగ పెట్టుబడులు తగ్గుముఖం పట్టడం, అధిక వడ్డీ రేట్లు, ప్రపంచ వృద్ధి మందగించడంతో హిందూ వృద్ధి రేటులో మందగమనం కొనసాగుతోందని అన్నారు. ఆర్థిక వృద్ధి రేటు నెమ్మదించడాన్ని వివరించేందుకు 1978లో భారత ఆర్థిక నిపుణుడు రాజ్ కృష్ణ 'హిందూ వృద్ధి రేటు' అనే పదాన్ని వినియోగించారు. గత నెలలో స్టాటిస్టికల్ ఆఫీస్ (ఎన్‌ఎస్‌ఒ) విడుదల చేసిన జాతీయ ఆదాయం తాజా అంచనాల్లో త్రైమాసిక వృద్ధిలో వరుసగా మందగమనం చోటు చేసుకుందని రాజన్ పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జిడిపి మొదటి త్రైమాసికంలో (ఏప్రిల్-జూన్) 13.2 శాతం నమోదు కాగా, రెండవ త్రైమాసికం (జులై -సెప్టెంబర్)లో 6.3 శాతానికి పడిపోగా, మూడవ త్రైమాసికంలో (అక్టోబర్ -డిసెంబర్) 4.4 శాతంగా క్షీణించిన సంగతి తెలిసిందే. అయితే ఆశావాదులు జిడిపిలో సవరణలను సూచిస్తారని కానీ... తాను మందగమనం గురించి ఆందోళన చెందుతున్నానని రాజన్ పేర్కొన్నారు. ప్రైవేట్ రంగం పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపకపోవడం, ఆర్‌బిఐ ఇప్పటికీ వడ్డీ రేట్లు పెంచడం, ప్రపంచ వృద్ధి ఏడాది అనంతరం నెమ్మదించే అవకాశం ఉన్నందున అదనపు వృద్ధి ఊపందుకుంటుందని తాను భావించడం లేదని స్పష్టం చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేట్లు ముఖ్యమైనవని రాజన్ పేర్కొన్నారు. తాజాగా అక్టోబర్-డిసెంబర్‌లో భారత జిడిపి సంఖ్యలు సంవత్సరం ప్రథమార్ధంలో రెండంకెల నుండి వృద్ధి మందగించడాన్ని సూచిస్తోందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో ఆర్‌బిఐ కేవలం 4.2 శాతం వృద్ధి రేటును అంచనా వేసిందని.. ఇది ఆందోళన కలిగిస్తోందని అన్నారు. ఈ సమయంలో అక్టోబర్ -డిసెంబర్ త్రైమాసికం సగటు వార్షిక వృద్ధి మూడేళ్ల క్రితం ఇదే మహమ్మారిసయంలో త్రైమాసికంతో పోలిస్తే... 3.7 శాతంగా ఉందని అన్నారు. ఇది మన హిందూ వృద్ధి రేటు ప్రమాదకర పరిస్థితికి దగ్గరగా ఉందని చెప్పారు.


## డేటింగ్ యాప్‌తో మహిళలను
# మోసం చేస్తున్న ముఠా అరెస్ట్

నోయిడా : డేటింగ్ యాప్‌తో వందలాది మహిళలను మోసం చేస్తున్న ముఠాను నోయిడా పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా డిసిపి హరీష్ చందర్ మీడియాతో మాట్లాడుతూ.. 'నిందితులు విదేశీయుల్లా నటించి డేటింగ్ యాప్‌తో మహిళలతో సన్నిహితంగా మెలిగారు. మహిళలు వారిని పూర్తిగా నమ్మిన తర్వాత ఒక తేదీ ఫిక్స్ చేసి భారత్‌కి వచ్చి వారిని కలుస్తామని చెప్పేవారని' ఆయన అన్నారు. మహిళల కోసం ఖరీదైన వస్తువులను బహుమతులుగా ఇచ్చేవారని, అలా ఇచ్చిన తర్వాత కస్టమ్స్ అధికారులు వారిని అరెస్టు చేసినట్లు మహిళలకు చెప్పి వారి విడుదలకు డబ్బు అవసరమని చెప్పి మహిళల దగ్గర డబ్బులు తీసుకునేవారని ఈ సైబర్ క్రైమ్‌కి పాల్పడిన నిందితుల్లోని ఓ నైజీరియన్ మహిళ పోలీసులకు తెలిపింది. ఇక ఈ ఘటనపై 'డేటింగ్ యాప్ పేరుతో మహిళలను మోసం చేస్తున్న ముఠాగుట్టు రట్టు చేసి.. వారిని అరెస్టు చేశాము. ఈ ఘటనకు పాల్పడిన ఓ మహిళతోపాటు 6 నైజీరియన్లను అరెస్టు చేశాము. నిందితుల వద్ద 3 ల్యాప్‌టాప్‌లు, 17 మొబైల్‌లు, ఇంటర్నెట్ డాంగిల్స్, రూ.40,860 నగదు, 3 పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకున్నామని' గౌతమ్ బుద్ధనగర్ పోలీస్ కమిషనరేట్ ఈమేరకు ట్వీట్ చేసింది. నిందితులపై ఐటి యాక్ట్ సెక్షన్ 20 కింద కేసు నమోదు చేసి.. దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు.




# ఆయిల్ దిగుమతుల్లో భారత్ సరికొత్త రికార్డ్..

న్యూఢిల్లీ : ఆయిల్ దిగుమతుల్లో భారత్ సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. సంప్రదాయ ముడిచమురు సరఫరాదారులు అయిన ఇరాక్, సౌదీ అరేబియాల కన్నా అధికంగా రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకుంది. ఫిబ్రవరి నెలలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లకు పెరిగి.. దిగుమతులు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. ప్రస్తుతం 35 శాతం చమురు దిగుమతుల వాటాను రష్యా దక్కించుకుంది. ఎనర్జీ కార్గో ట్రాకర్ వోర్టెక్సా ప్రకారం, భారతదేశం దిగుమతి చేసుకున్న మొత్తం చమురులో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ సరఫరా చేయడం ద్వారా వరసగా ఐదో నెల అతిపెద్ద చమురు సరఫరాదారుగా రష్యా నిలిచింది. ఫిబ్రవరి 2022 రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముందు భారత చమురు దిగుమతుల్లో రష్యా కేవలం 1 శాతం కన్నా తక్కువ మార్కెట్ వాటాను కలిగి ఉండేది. చైనా, అమెరికా తర్వాత ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారుగా భారత్ ఉంది. ఉక్రెయిన్ యుద్ధ ఫలితంగా పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షలు విధించాయి. ఇదే సమయంలో సౌదీ నుంచి భారత్ చమురు దిగుమతులు 16 శాతం




తగ్గగా, అమెరికా నుంచి చమురు దిగుమతి 38 శాతం తగ్గింది. దశాబ్దాలుగా భారత్‌కు చమురు దిగుమతిదారులుగా ఉన్న సౌదీ అరేబియా, ఇరాక్ నుండి కొనుగోలు చేసి చమురు కన్నా ఇప్పుడు రష్యా నుంచే భారత్ అధికంగా కొనుగోలు చేస్తోంది. ప్రస్తుతం గణాంకాల ప్రకారం ప్రతీరోజూ రష్యా నుంచి 1.6 మిలియన్లు, ఇరాక్ నుంచి 9,39,921 బ్యారెల్స్, సౌదీ నుంచి 6,47,813 బ్యారెళ్లు, అమెరికా నుంచి 4,04,570 బ్యారెళ్లను భారత్ దిగుమతి చేసుకుంటోంది.

# అదానీ బొగ్గు కుంభకోణంపై విచారణ జరిపించండి : ఆప్




న్యూఢిల్లీ : బొగ్గు కుంభకోణానికి సంబంధించి అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్‌పై విచారణ జరిపించాలంటూ ఆప్ కేంద్రాన్ని కోరింది. రాజస్థాన్ ప్రభుత్వంతో భాగస్వామ్య ఒప్పందంలో భాగంగా అదానీ ఎంటర్ ప్రైజెస్ చత్తీస్‌గఢ్ నుండి బొగ్గును తవ్వి తీస్తోందని, అయితే ఆ బొగ్గును ఆ కంపెనీకి చెందిన మరో ప్లాంట్‌కు తరలిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసింది. అదానీ బొగ్గు కుంభకోణంపై విచారణ జరిపించాలని ఆప్ ప్రతినిధి సంజరు సింగ్ కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖను కోరారు. మోడీ ప్రభుత్వానికి చెందిన దర్యాప్తు సంస్థలు అదానీ లక్ష్యంగా ఎందుకు దాడులు చేయడం లేదని మండిపడ్డారు. అదానీ కంపెనీ గుజరాత్ ఊర్జా వికాస్ నిగమ్‌కు 150 మెగావాట్ల విద్యుత్‌ను అందించే ఒప్పందాన్ని ఉల్లంఘించడంపై దర్యాప్తు చేయాలంటూ కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ మరియు గుజరాత్ ప్రభుత్వానికి గతేడాది అదనపు విద్యుత్ శాఖ కార్యదర్శి లేఖ రాశారని కూడా సంజరు సింగ్ పేర్కొన్నారు.

### బిజెపి ఆరోపణలను తిప్పి కొట్టిన రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : విదేశాల్లో భారత ప్రతిష్టను దిగజారుస్తున్నారంటూ బిజెపి చేసిన ఆరోపణలను కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తిప్పికొట్టారు. ఇటీవల అమెరికాలోని కేంబ్రిడ్జ్ యూనివర్శిటీలో రాహుల్ ప్రసంగంపై బిజెపి విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. స్వాతంత్ర్యం వచ్చిన 60 నుంచి 70 ఏళ్లలో ఏ అభివృద్ధి జరగలేదని విదేశాల్లో ప్రధాని మోడీ ప్రకటించడం తనకు గుర్తుందని, ఆ కాలంలో అపరిమిత స్థాయిలో అవినీతి జరిగిందని ఆయన చెప్పారని అన్నారు. తానెప్పుడూ దేశం పరువు తీయలేదని, తన మాటలను బిజెపి వక్రీకరించిందని మండిపడ్డారు. వక్రీకరించినా పర్వాలేదు.

# మా దేశంలో ఎన్నికలా.. కష్టమే..!



ఇస్లామాబాద్: పొరుగుదేశం పాకిస్థాన్ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. అక్కడ రోజువారీ కార్యకలాపాల నిర్వహణకూ నిధులు లేవు. ఇక ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరగాల్సి ఉంది. దేశవ్యాప్తంగా ఎన్నికలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. తాజాగా ఇదే అంశంపై అక్కడి ప్రభుత్వానికి ప్రశ్న ఎదురైంది. దీనిపై పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ మీడియాతో మాట్లాడుతూ.. 'ఎన్నికలు నిర్వహించేందుకు ఆర్థిక శాఖ వద్ద నిధులు లేవు' అని వెల్లడించారు.'ప్రస్తుతం పాక్ ఆర్థిక పరిస్థితి అస్సలు బాగోలేదు. దేశం ఎన్నో సమస్యల సుడిగుండంలో చిక్కుకుపోయి ఉంది. సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడం ఎంతో ఖర్చుతో కూడుకున్న పని. ఈ సమయంలో పాక్(%ఖుఎఆర్ఖుఅ%) వాటిని భరించే స్థితిలో లేదు. నేతలు, ఆర్మీ ఉన్నతాధికారులు కలిసి అందరికి ఆమోదయోగ్యమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే ప్రస్తుతమున్న మార్గం. ఆ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను సరిదిద్దాలి' అంటూ రాజకీయ విశ్లేషకులు కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ మార్గంలో ఉన్న అతిపెద్ద అవరోధం ఇమ్రాన్ ఖాన్ అని వ్యాఖ్యానించారు. 'ఆయన రాజకీయాలను ఆటలాగా చూస్తున్నారు. ఏమైనా చేసి గెలవడమే ముఖ్యమనుకుంటున్నారు. కానీ అలా రాజకీయాలు నడవవు. అందరితో మమేకమై ముందుకు సాగాల్సి ఉంటుంది' అని వెల్లడించారు.తన హత్యకు కుట్ర చేస్తున్నారంటూ ఇమ్రాన్చేసిన వ్యాఖ్యలు అబద్ధమని రక్షణశాఖ మంత్రి ఖవాజా మండిపడ్డారు. ఆయన ఇప్పటివరకు చేసిన వ్యాఖ్యలు ఇదే విషయాన్ని వెల్లడిస్తున్నాయని తెలిపారు. ఇమ్రాన్ రోజూ ఏదో ఒక సంక్షోభం సృష్టిస్తున్నారని.. అయితే ప్రభుత్వం వాటిని ఎదుర్కొంటోందని, త్వరలో ఈ సంక్షోభాలు ముగిసిపోతాయని తెలిపారు.

### జల వనరుల వినియోగంపై కొత్త కార్యాచరణ అవశ్యం

# మానవాళికి యుఎన్ చీఫ్ పిలుపు



న్యూయార్క్ : భవిష్యత్ తరాల వారు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వుండాలంటే జల వనరులను పరిరక్షించుకోవడానికి అత్యవసర ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్ హెచ్చరించారు. "మానవాళి అందరికీ అత్యంత విలువైన వనరంటే నీరే, అంతర్జాతీయ రాజకీయ ఎజెండాలో ఈ జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం వుంది." అని గుటెరస్ పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరిగిన ఐక్యరాజ్య సమితి సదస్సు ముగింపులో ఆయన మాట్లాడారు. మానవాళి ఆశలన్నీ భవిష్యత్ కోసం ఏదో ఒక రకంగా జల వనరుల కార్యాచరణ ఎజెండాకు జీవమిచ్చేందుకు నూతన సైన్స్ ఆధారిత ప్రణాళికను రూపొందించడంపై ఆధారపడి వుంటాయని గుటెరస్ కోరారు. "ఇక ఇప్పుడు ఆచరణలోకి దిగాల్సిన సమయం ఆసన్నమైంది." అన్నారు. అందరికీ సురక్షితమైన తాగునీరు, అందరికీ పారిశుధ్యం – 2030 జల వనరుల లక్ష్యాలను ఎదుర్కొనేందుకు ప్రపంచం సిద్ధంగా లేదని అన్నారు. నీరు మానవాళి జీవనాధారం అని ఈ వారంలో సదస్సు ప్రారంభంలో గుటెరస్ వ్యాఖ్యానించారు. విచ్చల విడిగా జల వనరులను ఉపయోగించడం వల్ల జల చక్రం దెబ్బతింటోందని, ఇది మరిన్ని ప్రకృతి విపత్తులకు దారి తీస్తోందని హెచ్చరించారు. ఈమూడు రోజుల సదస్సు సందర్భంగా ఎన్జిఓలు, ప్రభుత్వాలు, ప్రైవేట్ రంగం మొత్తంగా దాదాపు 700 హామీలిచ్చాయి. 10వేల మంది ప్రతినిధులు పాల్గన్నారు. టాయిలెట్ల నిర్మాణం నుండి క్షీణించిన మూడు లక్షల కిలోమీటర్ల నదీ పరీవాహక ప్రాంతాల పునరుద్ధరణ వరకు అనేక రకాల హామీలు వచ్చాయి.

## ఆటోమేటిక్ అనర్హత'ను సవాల్ చేస్తూ సుప్రీంలో వ్యాజ్యం



న్యూఢిల్లీ : కాంగ్రెస్ నేత రాహుల్గాంధీ అనర్హత వేటకు గురైన నేపధ్యంలో "ఆటోమేటిక్ అనర్హత"ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో తాజాగా పిటిషన్ దాఖలైంది. కేరళకు చెందిన సామాజిక కార్యకర్త అభా మురళీధరన్ సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 8(3) ప్రకారం చట్టసభ్యుల 'ఆటోమేటిక్ అనర్హత', రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువకాలం జైలు శిక్ష విధించడాన్ని సవాల్ చేస్తూ మురళీధరన్ ఈ పిటిషన్ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా దోషిగా తేలిన ప్రజాప్రతినిధినిప్రజాప్రాతినిధ్య చట్టంలోని 8(3) కింద ఆటోమేటిక్గా అనర్హుడిగా ప్రకటించడం రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమేనని పిటిషనర్ ఆరోపించారు. సభ్యుని నేర స్వభావం, తీవ్రతతో సంబంధం లేకుండా ఆయనపై అనర్హతను అమలు చేయడం రాజ్యాంగంలోని 14వ అధికరణను ఉల్లంఘించడమేనని ఆయన పేర్కొన్నారు. సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమైన 'ఆటోమేటిక్ అనర్హత' పై తగిన ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషనర్ కోరారు.కాగా, గతంలో దోషిగా తేలిన ప్రజాప్రతినిధులపై అనర్హత వేటువేసే ముందు వారికి మూడు నెలల సమయం ఇచ్చేవారు. ఆలోపు వారు పై కోర్టుల్లో అప్పీలు చేసుకునే అవకాశముంటుంది. న్యాయపరమైన అవకాశాలన్నీ వినియోగించుకునేవరకు వారిపై వేటు పడేది కాదు. కానీ ఈ నిబంధనపై గతంలో సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. న్యాయస్థానం దాన్నికొట్టేసి ప్రజాప్రతినిధులు దోషులుగా తేలిన వెంటనే వారిని అనర్హులుగా పరిగణిస్తూ 1951 చట్టంలో సవరణలు చేసింది. ఈ చట్ట సవరణ ప్రకారమే తాజాగా రాహుల్కి శుక్రవారం అనర్హత వేటు పడింది.


### నాసిరకంగా కోవిడ్ పరీక్షలు

# కేంద్ర ఆరోగ్యశాఖ అసంతృప్తి



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కోవిడ్ నిర్ధారణ పరీక్షలు నాసిర కంగా సాగుతున్నాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలో కోవిడ్ కేసులు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాం తాలకు పలు సూచనలతో ఒక అడ్వయిజరీ పత్రాన్ని జారీ చేసింది. కోవిడ్ పరీక్షల స్థాయి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) ప్రమా ణాలతో పోలిస్తే తగినంతగా లేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ హెచ్చరించింది. 10 లక్షల జనాభా వున్న చోట రోజుకు 140 పరీక్షలు జరగాలని డబ్ల్యుహెచ్ఓ ప్రామాణికంగా నిర్దేశించింది. దానితో పోలిస్తే ప్రస్తుత పరీక్షల స్థాయి తగిన రీతిలో లేదని అభిప్రాయపడింది. జిల్లా, బ్లాక్ల స్థాయిల్లో జరిగే పరీక్షలు కూడామారుతున్నాయని ఆరోగ్య శాఖ పేర్కొంది. రాపిడ్ యాంటిజెన్ పరీక్షలపై కొన్ని రాష్ట్రాలు మరీ ఎక్కువగా ఆధారపడుతున్నాయని తెలిపింది. కొత్తగా తలెత్తే హాట్స్పాట్లను గుర్తించడానికి, వైరస్ వ్యాప్తి చెందకుండా నివారించేలా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి గరిష్ట స్థాయిలో కోవిడ్ పరీక్షలు చేయడం కీలకమని అడ్వైజరీ పత్రంలో పేర్కొంది. కోవిడ్ కేసులు పెరుగుతున్న దరిమిలా అందుకు తగినవిధంగా బెడ్లు, ఐసియు బెడ్ లు, వైద్య పరికరాలు, మెడికల్ ఆక్సిజన్, వాక్సినేషన్ కవరేజీ వంటి అంశాల్లో ఆస్పత్రుల సన్నద్ధతను సమీక్షించాల్సిందిగా రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. ప్రాథమిక కోవిడ్ వ్యాక్సినేషన్ను విస్తృతంగా వేసిన తర్వాత ముందస్తు డోస్ను 27 శాతం మంది వేసుకున్నారు. ఇదిలావుండగా, 10, 11 తేదీల్లో దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ను నిర్వహించ తలపెట్టారు. ఈ డ్రిల్లో అన్ని జిల్లాల నుండి (ప్రభుత్వ, ప్రైవేటు) ఆరోగ్య బృందాలు పాల్గొంటాయని భావిస్తున్నారు.

## మూడు నెలల్లోగా ఆన్లైన్ ఆర్టిఐ పోర్టల్స్ : సుప్రీంకోర్టు ఆదేశం




న్యూఢిల్లీ : పాలనలో పారదర్శకత కోసం ఆన్లైన్ సమాచార హక్కు (ఆర్టిఐ) పోర్టల్స్ను మూడు నెలల్లోగా ఏర్పాటు చేసి అమల్లోకి తీసుకురావాల్సిందిగా రాష్ట్రాలను, కేంద్ర పాలిత ప్రాంతాలను సుప్రీం కోర్టు ఆదేశించింది. హైకోర్టుల్లో, జిల్లా కోర్టుల్లో ఏర్పాటు చేసేందుకు కూడా హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్స్కు ఇదే గడువును విధించింది. న్యాయవాది జోస్ అబ్రహం ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రవాసీ లీగల్ సెల్ దాఖలు చేసిన పిటిషన్పై విచారించిన బెంచ్ ఈ ఆదేశాలు జారీ చేసింది. ఎలక్ట్రానిక్ సాధనాల ద్వారానైనా దరఖాస్తు చేసుకునే చట్టబద్ధమైన హక్కు సమాచారాన్ని కోరేవారికి వుంటుందని సమాచార హక్కు చట్టం 2005లోని సెక్షన్ 6(1) పేర్కొంటోంది. కానీ అనేక హైకోర్టులు, జిల్లా కోర్టులు మాత్రం కేవలం భౌతికంగా వచ్చిన ఆర్టిఐ దరఖాస్తులను మాత్రమే స్వీకరిస్తున్నాయని అబ్రహం చెప్పారు. సమాచారం కావాలని కోరే అభ్యర్థనల కోసం సుప్రీం కోర్టు ఇటీవలనే ఆన్లైన్ పోర్టల్ ఏర్పాటు చేసింది. 2005లో ఈ చట్టాన్ని తీసుకువచ్చిన 17 ఏళ్ల తర్వాత, కొన్ని హైకోర్టులు ఆన్లైన్ వెబ్ పోర్టల్స్ను అమలు చేస్తున్నాయని సుప్రీం తెలిపింది.

# అవగాహనే అస్త్రం..!





మార్కెట్లో సగానికిపైగా నకిలీ వస్తువులు, దోపిడీ ధోరణితో నాసిరకం వస్తువులు అంటగడుతున్నారు. చిన్న పిల్లలు తినే పదార్థాలను నకిలీ లేబుల్స్తో అమ్మేస్తూ.. ప్రాణాల మీదకు తెస్తున్నారు. కొనుగోలు చేసిన వస్తువుకు పరిమాణం, స్వచ్ఛత, నాణ్యత, ప్రమాణం వ్యాపారస్తుడు చెప్పినట్లు లేకపోవడం.. దీనిపై ఏమి చేయాలనే అవగాహన వినియోగదారుడికి లేకపోవడంతో ఎక్కువమంది మోసాలకు గురవుతున్నారు. కానీ తినే పదార్థాల నుండి సినిమా టికెట్లు, కార్ల కొనుగోలు, భవనాల నిర్మాణం, కొనుగోలు, ఇన్సూరెన్సులు, పోస్టల్, లీగల్, విద్యుత్, నీరు తదితర అన్ని అంశాలపైనా వారికి అన్యాయం జరిగిందని భావించిన ప్రతి ఒక్కరూ నేరుగా ఫిర్యాదు చేసి, వారే వాదించుకుని న్యాయం పొందొచ్చు. ఈ నేపథ్యంలో వినియోగదారుల హక్కులు, వారికి వర్తించే చట్టం, కోర్టులో పిటీషను దాఖలు చేసుకోవడం, ఖర్చు లేకుండా న్యాయం పొందడం, సొంతంగా వాదించుకోవడం కోసం అనేక చట్టాలున్నాయి. మార్కెట్లో పెరిగిపోతున్న దోపిడీని అరికట్టేందుకు పార్లమెంటు 'వినియోగదారుల హక్కుల పరిరక్షణా చట్టాన్ని' 1986 డిసెంబరు 24న ఆమోదించింది. అయితే సాంకేతికత పెరిగిన నేపథ్యంలో 2019లో పాత చట్టాన్ని , మరో చట్టాన్ని ముందుకు తెచ్చారు. ఇది 2020 జులై 20వ తేదీ నుండి అమల్లోకి వచ్చింది. వినియోగదారుల హక్కుల చట్టాన్ని ప్రథమంగా అమెరికా అధ్యక్షులు జాన్ ఎఫ్ కెనడీ 1962 15న యుఎస్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అది ప్రపంచ దేశాల్లో 1973 నుండి అమల్లోకి వచ్చింది. దాంతో 15వ తేదీని 'అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల పరిరక్షణా దినం'గా జరుపుతున్నారు. దీనికంటే ముందే 1920లో రాల్ఫ్ నాడార్ అనే వ్యక్తి వినియోగదారుల హక్కులపై పోరాటం చేసినట్లు ఆ చట్టం ప్రతినిధులు చెబుతున్నారు. మనదేశంలో వినియోగదారుల రక్షణ చట్టం 1986 డిసెంబర్ 24న అమల్లోకి వచ్చింది. దాదాపు అన్నింటా మోసాలు, అవకతవకల నుండి రక్షణ కల్పిస్తోంది. పరిష్కారం, నివారణ, న్యాయపరమైన మార్గాల ద్వారా ఎలాంటి వ్యయ ప్రయాసలూ లేకుండా నష్టపరిహారం అందించడంలో న్యాయం చేస్తుంది. 'రైట్ టు సేఫ్టీ, రైట్ టు బి ఇన్ఫార్మ్, రైట్ టు చూజ్' అనే నినాదాలతో వినియోగదారుల హక్కుల కోసం పనిచేస్తోంది. కానీ కొంత కాలంగా మార్కెట్లో సగానికి పైగా నకిలీ వస్తువులు, దోపిడీ ధోరణితో నాసిరకం వస్తువులు ఇబ్బడిముబ్బడిగా డంప్ అవుతున్నాయి. తినే పదార్థాల నుండి సినిమా టిక్కెట్లు, కార్ల కొనుగోలు, భవనాల నిర్మాణం–కొనుగోలు, ఇన్సూరెన్సులు, పోస్టల్, లీగల్, విద్యుత్, నీరు తదితర అన్ని అంశాలపైనా.. అన్యాయం జరిగిందని భావించిన ప్రతి ఒక్కరూ నేరుగా ఫిర్యాదు చేసి, కోర్టులో వారే వాదించుకుని న్యాయం పొందొచ్చు. దీనిపై అవగాహన కల్పించడంతో పాటు, జరిగిన నష్టానికి పరిహారం పొందేలా కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన ప్రత్యేక వెబ్సైట్ కూడా ఉంది. వినియోగదారుల హక్కుల చట్టానికి లోబడి రూపొందించిన ఈ వెబ్సైట్లో అనేక అవకాశాలను ప్రభుత్వం కల్పించింది. నష్టపోయిన వినియోగదారుడు కోర్టును ఆశ్రయించడం, కనీస రుసుముతో న్యాయం పొందడం ఎలా అన్నదే చట్టం ఉద్దేశం. ఈ చట్టం అమల్లోకి వచ్చి, దశాబ్దాలు గడుస్తున్నా వినియోగదారులకు వారి హక్కుల గురించి అవగాహన లేదు. కల్పించే ప్రయత్నాలూ చేయడం లేదు. వ్యాపారులు, తయారీదారులే పాలకులుగా మారడంతో పార్లమెంటులోనూ చట్టానికి తూట్లు పొడిచేలా వ్యవహరిస్తున్నారనే విమర్శలూ ఉన్నాయి. వారి ఆధ్వర్యంలోనే నడిచే ప్రభుత్వాలు ప్రచారం కల్పించడం లేదనే విమర్శలూ ఉన్నాయి.

# ప్రపంచ క్షేమం కోరేది.. సైన్స్



ఉదయాకాశం వెలుగుల్లో చెట్లు ఎంత అందంగా కనబడతాయో మీరు ఎప్పుడైనా గమనించారా? నాకు వీటిని చూస్తూ ఉంటే స్ఫటిక నిర్మాణం గురించిన ఆలోచనలు వస్తుంటాయి.. అందుకే 'విజ్ఞానం అత్యుత్తమైన సృజనాత్మక కళారూపం' అని సివి రామన్ ఎప్పుడూ చెబుతుండేవారు. రామన్ పరిశోధనలు సైన్స్లో ఒక కొత్త విభాగం. అలాగే.. 'విజ్ఞానశాస్త్ర సారాంశం, ప్రయోగశాలల పరికరాలతో వికసించదు.. నిరంతర పరిశోధన.. స్వంతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి.. సామాజికంగా అమలు చేయడం.. ఇవే విజ్ఞానశాస్త్ర సాగరాన్ని మథించి వేస్తాయి' అంటూ భారతరత్న అందుకున్న సమయంలో రామన్ చేసిన ప్రసంగం. ఇది నేటి యువతకు ఎంతో ప్రేరణగా నిలుస్తుంది. సైన్సు మనకు ఏమీ తెలియని అయోమయస్థితి నుండి, నిర్దిష్టమైన అవగాహన దిశగా, కచ్చితమైన, విశ్వసనీయమైన మార్గం గుండా తీసుకొని పోతుందనటంలో ఎలాంటి సందేహమూ లేదు. ప్రస్తుత ప్రపంచంలో ఏ దేశమైనా ఆర్థిక, సామాజిక, పారిశ్రామిక అభివృద్ధి అనేది ఆ దేశ శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో మాత్రమే కొలమానంగా పరిగణించబడుతుంది. అందుకే నేడు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం అనేది ఒక కొలమానంగా మారింది. అయితే ఈ విషయాలు ఇప్పుడు చెప్పుకోవాల్సి వచ్చింది. అందుకు ప్రస్తుతం దేశంలోని పరిస్థితులు, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధి, సైన్స్ పట్ల సమాజపు ఆలోచనలు, శాస్త్రీయ దృక్పథం, ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు కారణం. ఒక రకంగా 'ఫిబ్రవరి' నెల సైన్స్ మాసంగా చెప్పుకోవచ్చు. బ్రూనో, గెలీలియో, డార్విన్, మెండలీవ్, సివి రామన్, భట్నాగర్లను తప్పనిసరిగా గుర్తు చేసుకోవాల్సిన నెల ఇది. సైన్స్ చరిత్రను మలుపు తిప్పిన ప్రముఖులు అనేక మంది గురించి యువతకు స్ఫూర్తిని కలిగించే చిన్న ప్రయత్నమిది. దేశ ప్రజలందరూ గమనించాల్సిన మరో అంశం. నోబెల్ బహుమతి గ్రహీత, జీవ సాంకేతిక శాస్త్ర ప్రముఖుడు ప్రొఫెసర్ వెంకట్రామన్ రామకృష్ణన్ ఫిబ్రవరి 4, 2023న చెన్నరులో దేశంలో సైన్స్ అభివృద్ధిపై విద్యార్థులతో ఓ సదస్సులో చర్చించారు. 2009లో 'రైబోజోమ్' సైన్స్ ఆవిష్కరణకు నోబెల్ బహుమతి పొందారు ఈయన. బరోడాలో సైన్స్ శిక్షణ పొంది, భవిష్యత్తుకు పునాదులు వేసుకున్నారు. తరువాత వెంకట్రామన్ రామకృష్ణన్ (వెంకీ) అమెరికా యూనివర్శిటీలో, ఐరోపా పరిశోధనా సంస్థలోనూ శిక్షణ పొందారు. జీవ సాంకేతిక రంగ నిపుణుడిగా రాటుదేలాడు. దానికి మూలం ఆయా దేశాల్లో సైన్స్–సాంకేతిక రంగాల్లో పురోగతికి సమకూర్చుతున్న వనరులు, ప్రోత్సాహకాలు. బ్రిటన్ పౌరుడిగా పరిశోధనా రంగంలో నిమగమైన వెంకీ తన మాతృదేశంలో సైన్స్ పురోగతిని ప్రత్యక్షంగా చూడాలని తరచుగా భారత్కు వస్తున్నారు. ఆ క్రమంలోనే ఈ నెల చెన్నరులో 'ఏసియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ జర్నలిజమ్' విద్యార్థుల సమక్షంలో తన ఆంగ్ల గ్రంథమైన – 'జన్యుమిషన్ : రైబోజోమ్' రహస్యాల్ని ఛేదించే ప్రయాణంలో (జీన్ మెషిన్: ద రేస్ టు డెసిఫర్ సీక్రెట్స్ ఆఫ్ రైబోజోమ్స్) తమిళంలోకి అనువదించేలా వారిని ప్రోత్సహించి, యువతకు ప్రేరణ కలిగించారు. దేశంలో సైన్స్ నడకను చర్చించి, విశ్లేషించారు.

# ఇంధన ధరలపై ఆందోళన



దేశంలోని మెజారిటీ మధ్య తరగతి ప్రజలు అధిక ఇంధన ధరలపై ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణాలలో కార్ల యజమానులు అసహనం ప్రకటించారు. ఇంధన ధరల పెంపుదల తమపై తీవ్ర ప్రభావం చూపిందని దాదాపు 52 శాతం మంది ప్రజలు ఎంజి మోటార్స్ సర్వేలో పేర్కొన్నారు. ఈ సంస్థ కోసం నీల్సన్ సంస్థ అర్బన్ మొబిలిటీ హ్యాపినెస్ సర్వేను నిర్వహించింది. దేశంలోని అహ్మదాబాద్, బెంగళూరు, పూణె, ముంబయి, ఢిల్లీ ఎన్సిఆర్, చెన్నరు, హైదరాబాద్, కోల్కత్తా తదితర ఎనిమిది నగరాల ప్రజలను భాగస్వామ్యం చేసింది. ఈ నగరాలలో ఎక్కువ భాగం వారి రోజువారీ ప్రయాణ సమయంలో అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సవాళ్లను గుర్తించింది. అర్బన్ మొబిలిటీ హ్యాపినెస్ సర్వేకు స్పందించిన వారిలో 18 నుంచి 37 ఏళ్ల వయస్సు ఉన్న పురుషులు, స్త్రీలు ఉండగా, వారి ఇంట్లో కనీసం ఒక కారు ఉంది. రిపోర్ట్ వివరాలు.. సర్వేలో పాల్గొన వారిలో దాదాపు 50 శాతం మంది ప్రతి నెలా ఇంధనం కోసం నెలకు రూ.6,000 కన్నా ఎక్కువ ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఇంధన ధరల పెరుగుదలతో 56 శాతం మంది ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతోందని హైదరాబాద్ వాసులు పేర్కొన్నారు. హైదరాబాద్లో సమీక్షకు స్పందించిన వారిలో 62శాతం మంది ట్రాపిక్ రద్దీతో ప్రయాణ సమయం పెరిగిందని అభిప్రాయపడ్డారు.

దాదాపు 64 శాతం మంది వ్యక్తులు పార్కింగ్ అందుబాటులో లేకపోవడం వల్ల తమ కార్లను ఉపయోగించకూడదని నిర్ణయించుకున్నామని లేదా పార్కింగ్ లభ్యతకు అనుగుణంగా తమ ప్లాన్లను సర్దుబాటు చేసుకోవాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఇప్పటికీ పెట్రోల్కు ప్రాధాన్యత ఇస్తున్నామని మెజారిటీ ప్రజలు అభిప్రాయపడ్డారు. "అర్బన్ మొబిలిటీ హ్యాపీనెస్ సర్వే ఫలితాలు భారతీయ వినియోగదారుల డ్రైవింగ్ ప్రవర్తన, మొబిలిటీ సొల్యూషన్ల కోసం వారి ప్రాధాన్యతలపై మాకు విలువైన సమాచారం లభించింది. కార్ల యజమానులు తమ వాహనాల పనితీరు, ఫీచర్లతో పాటు సౌలభ్యం, భద్రత, మొత్తం డ్రైవింగ్ అనుభవానికి కూడా ప్రాధాన్యత ఇస్తారని సర్వే స్పష్టంగా తేటతెల్లం చేసింది. అత్యాధునిక మొబిలిటీ సొల్యూషన్లను అందించేందుకు మా బ్రాండ్ మా వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా ఉండవలసిన ప్రాముఖ్యతను మేము అర్థం చేసుకున్నాము" అని ఎంజి మోటార్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ గౌరవ్ గుప్తా పేర్కొన్నారు.

## చికెన్.. పన్నీర్ ఈ రెండింటిలో ఆరోగ్యానికేది మంచిది?

చికెన్,పన్నీర్..ఈ రెండింటిలో ఆరోగ్యానికి ఏది మంచిది? అని తెలుసుకోవాలనుందా? మరి వీటిల్లో ఏది తింటే మంచిదో తెలుసుకుందామా! పన్నీర్ : పన్నీర్లో ఒమెగా 3, ఒమెగా 6 ఫ్యాటీ ఆసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి రుమటాయిడ్ ఆర్థరైటిస్ను నివారించడంలో సహాయపడుతుంది. అలాగే పన్నీర్ హెమోగ్లోబిన్ మెరుగుపరుస్తుంది. ఇది బ్రోన్కైటిస్,ఆస్తమా, దగ్గు, జలుబు వంటి వ్యాధులు దరిచేరకుండా ఉండేలా శీరరంలో రోగనిరోధకశక్తిని పెంపొందించడంలో సహాయపడుతుంది. ఇది పిల్లల ఆరోగ్యానికి మేలుచేస్తుందని వైద్యులు చెబుతున్నారు. పన్నీర్లో కాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలకు, దంతాలకు,రక్తం గడ్డ కట్టేందుకు సహాయపడుతుంది. చికెన్ : చికెన్ని తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ఇందులోని అమైనోయాసిడ్లకు మూలమైన లీన్ ప్రొటీన్ ఉంటుంది. ఇది కండరాలు, ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు సహాయపడుతుంది. గాయాలు తగ్గించడంలోనూ, బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది. చికెన్లో విటమిన్ బి12 నాడీవ్యవస్థను, జీర్ణ వ్యవస్థను, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**